Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్: మహ్మద్ షఫీ అహ్మద్

IRS PUBLICATIONS

irspublications12@gmail.com

శుక్రవారం, 06 సెప్టెంబర్ 2024 విజయవాడ | సంపుటి: 01 - సంచిక : 88 | పేజీలు : 08 వెల రూ.6.50

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi



ప్రభుత్వాన్ని ఇబ్బంది పెడితే కఠిన చర్యలు

## ఎన్నడూ చూడని..

# జల ప్రళయం..!

**❖ఏపీకి కేంద్రం సహాయం.. ❖ శివరాజ్ సింగ్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు**

**విజయవాడ-సూర్య వాస్తవం**




గతంలో ఎన్నడూ చవి చూడనంత జల ప్రళయాన్ని విజయవాడ చవి చూసిందని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. గురువారం విజయవాడలోని జక్కంపూడి కాలనీ వరద ప్రభావిత ప్రాంతంలో శివరాజ్ సింగ్ చౌహాన్ పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లో సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ.. వరద ప్రభావిత ప్రాంతాల్లో బాధితుల పట్ల ఏపీ ప్రభుత్వం స్పందించిన తీరు అభినందనీయమని కొనియాడారు. బాధితులకు సహాయ చర్యలు వేగంగా అందుతున్నాయని తెలిపారు. వరద బాధితులకు ఆహారం, నీరు, పాలు వేగంగా అందిస్తున్నారని చెప్పారు. ఇంకా సహాయ చర్యలు కొనసాగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయానా వరద ప్రాంతాల్లో పర్యటించడం గొప్ప విషయమని ప్రశంసించారు. అందరం కలిసి బాధితులను గట్టెక్కించాలని అన్నారు. తాను వరద ప్రాంతాలను పరిశీలించానని శివరాజ్ సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు. పరిస్థితులు అదుపులోకి రావడానికి కొంత సమయం పడుతుందని చెప్పారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సహాయ చర్యల్లో పాల్గొంటున్నారని శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించారు. కృష్ణా నది, బుడమేరు పొంగిందని చెప్పారు. సీఎం చంద్రబాబు కలెక్టరేట్‌నే సెక్రటేరియేట్ చేసుకున్నారని వివరించారు. భారీ వర్షాల నేపథ్యంలో చంద్రబాబు అండ్ టీం 24 గంటలు పని చేసి బాధితులకు అండగా నిలిచారని అన్నారు. కేంద్రప్రభుత్వం ఏపీకి పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఇంతటి జలప్రళయం సంభవించినా మృతుల సంఖ్యని తగ్గించగలిగారని శివరాజ్ సింగ్ చౌహాన్ వ్యాఖ్యానించారు. ఐఏఎస్

- మిగతా 2లో..

## భిన్నత్వంలో ఏకత్వం ప్రాధాన్యత

# యువతకు వివరించాలి



**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం**

రాజ్యాంగం, భిన్నత్వంలో ఏకత్వం ప్రాధాన్యతను గురించి యువతకు అవగాహన కల్పించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు. ఇటీవల భిన్నత్వంలో ఏకత్వంపై జరుగుతున్న దాడుల వలన కలిగే దుష్ప్రభావాలను గురించి ఉపాధ్యాయులు యువతకు వివరించాలని అన్నారు. సెప్టెంబర్ 5న ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా గురువారం ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. అధ్యాపకులు దేశభక్తి, కఠోర శ్రమ, అంకిత భావం మరియు సమానత్వంల ప్రాముఖ్యతను బోధించడం ద్వారా భవిష్యత్ తరాలకు దిశా నిర్దేశం చేయాలని, వారిని ధృడంగా నిలపాలని అన్నారు. సమాజానికి నిజాయితీ, సత్యం యొక్క నిజమైన మార్గాన్ని చూపుతూ దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయులు నిజమైన దేశ నిర్మాతలని ఎక్స్‌లో పేర్కొన్నారు.

- మిగతా 2లో..

## మెరుగైన వేతనాలు..

# పని పరిస్థితులు కల్పించాలి

- అమెరికా వ్యాప్తంగా 10 వేల మంది కార్మికుల సమ్మె




- మిగతా 2లో..

## టీడీపీ ఎమ్మెల్యే

# కోనేటి ఆదిమూలం సస్పెన్షన్



**అమరావతి-సూర్య వాస్తవం:** మహిళపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ సత్యవేడు టీడీపీ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను టీడీపీ అధిష్టానం సస్పెన్షన్ చేసినట్టు ప్రకటించింది. లైంగిక వేధింపుల ఆరోపణలతో అధిష్టానం ఈ నిర్ణయం తీసుకుంది. గురువారం హైదరాబాద్‌లో బాధితురాలు మీడియా సమావేశంలో సత్యవేడు ఎమ్మెల్యే లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని ఆరోపణలు చేసింది. స్పందించిన టీడీపీ అధిష్టానం కొన్ని గంటల్లోనే సస్పెన్షన్ చేసినట్టు ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌రావు వెల్లడించారు.

## హైడ్రా పేరుతో ...

# వసూళ్లకు పాల్పడితే జైలు

**హైదరాబాద్-సూర్య వాస్తవం**



హైడ్రా పేరుతో వసూళ్లకు పాల్పడే వారిపై హైడ్రా చీఫ్ రంగనాథ్ సీరియస్ అయ్యారు. హైడ్రాకు ఫిర్యాదు చేస్తామంటూ బెదిరించి వసూళ్లకు పాల్పడితే జైలు జీవితం తప్పదంటూ వార్నింగ్ ఇచ్చారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లో నిర్మాణాలు చేసిన బిల్డర్లను బెదిరింపులకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. హైడ్రా పేరుతో వసూళ్లకు పాల్పడితే తమ దృష్టికి తీసుకురావాలంటూ రంగనాథ్ సూచించారు. అమీన్ పూర్‌లో వసూళ్లకు పాల్పడ్డ సామాజిక కార్యకర్త విప్లవ్ అరెస్ట్ అయ్యారు. .హైడ్రా విభాగాన్ని తప్పుదోవ పట్టించే విధంగా యత్నిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయంటూ రంగనాథ్ హెచ్చరికలు జారీ చేశారు.

**ఏసీబీ డీజీ వార్న్**

హైడ్రా పేరు చెప్పి లంచాలు వసూలు చేస్తే చర్యలు తప్పవన్న ఏసీబీ డీజీ కూడా హెచ్చరించారు. హైడ్రా పేరుతో కొందరు ప్రైవేటు , ప్రభుత్వ అధికారులు పాత నోటీసులు ఇస్తున్నారన్నారు. ఫిర్యాదులను సాకుగా చూపి ప్రజల నుంచి లంచాలు డిమాండ్ చేస్తుట్లు తమ నోటీసుకి వచ్చిందన్నారు. డబ్బులు డిమాండ్ చేసిన హైడ్రా పేరును చూపిస్తే ఏసీబీకి ఫిర్యాదు చేయాలన్నారు. అలాంటి వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకోవడానికి వెంటనే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064ను సంప్రదించాలన్నారు. అటువంటి ఇన్‌ఫార్మర్ల పేర్లు గోప్యంగా, సురక్షితంగా ఉంచబడతాయని ఏసీబీ డీజీ పేర్కొన్నారు.

**ఇదీ సంగతి..**

హైడ్రా పేరుతో బ్లాక్ మెయిల్‌కు పాల్పడుతున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు

- మిగతా 2లో..

## తొలిరోజు

# బౌలర్లదే హవా..!

- ❖ ఆశించని స్థాయిలో సత్తా చాటని స్టార్ ఆటగాళ్లు
- ❖ రెండంకెల స్కోర్ దాటని శ్రేయస్, పడిక్కల్, రుతురాజ్,
- ❖ ఇండియా డీ 164 ఆలౌట్
- ❖ అక్షర్ పటేల్ మెరుపు ఇన్నింగ్స్
- ❖ ఆరు సిక్సులు, ఆరు బౌండరీలో 86 పరుగులు చేసిన అక్షర్
- ❖ ఆటముగిసే సమయానికి ఇండియా సీ 91/4
- ❖ దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్



- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## మెరుగైన వేతనాలు..
# పని పరిస్థితులు కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి)

**వాషింగ్టన్-సూర్య వాస్తవం**

మెరుగైన వేతనాలు, పని పరిస్థితులు కావాలని, మరింతమంది సిబ్బంది నియామకం జరగాలని కోరుతూ అమెరికావ్యాప్తంగా ఆదివారం ఉదయం నుండి 10వేల మందికి పైగా హౌటల్ కార్మికులు సమ్మెకు దిగారు. అమెరికావ్యాప్తంగా కార్మిక లోకం ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతోంది. ఈ నేపథ్యంలో 'ఒక ఉద్యోగం సరిపోతుంది' అనే నినాదంతో హౌటల్ కార్మికులు అందరూ కలిసి ఒక తాటిపైకి వచ్చి ఆందోళనలు చేపట్టారు. బోస్టన్, శాన్‌ఫ్రాన్సిస్కో, శాండియాగో, శాన్‌జోస్, సియాటిల్, గ్రీన్‌విచ్‌లతో సహా 9 నగరాల్లోని హౌటళ్ళ కార్మికులందరూ సమ్మె చేస్తున్నారు. సోమవారం ఉదయం బాల్టిమోర్‌లో మరో 200మంది తమ విధులను బహిష్కరించారు. 'మా కుటుంబాలను పోషించలేని వేతనాలను మేం వ్యతిరేకిస్తున్నాం. ఇది అవమానకరం, ఇక్కడితో దీన్ని ఆపాలి' అంటూ వారు నినాదాలు చేశారు. హిల్టన్, హయత్, మారియట్‌లతో సహా ప్రముఖ హౌటళ్ళ కార్మికులు కూడా సమ్మెకు దిగారు. ఇటీవలి సంవత్సరాల్లో హౌటళ్ళ ఆదాయం బాగా పెరిగింది. రికార్డు స్థాయిల్లో లాభాలను ఆర్జిస్తున్నారు. కానీ కార్మికుల వెతలు మాత్రం తీరడం లేదు. పెరిగిన వ్యాపారం వల్ల కలిగే లాభాలేవీ తాము కనీసం చూడను కూడా చూడడం లేదని వారు వాపోతున్నారు. కోవిడ్ సమయంలో కోత విధించిన జీతాలే ఇప్పటికీ కొనసాగిస్తుండడం విచారకరమని కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. 2019 నుండి 2022 నాటికి సిబ్బంది 13శాతం తగ్గిపోయారు. బతకాలంటే వారానికి 70 నుండి 80 గంటల పాటు పనిచేయాల్సి వస్తోందని, కనీసం పిల్లలను కూడా చూసుకోవడానికి వుండడం లేదని అల్‌ఫ్రెడో అనే కార్మికుడు ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మె చేస్తున్న హౌటళ్ళ సర్వీసులను ఉపయోగించుకోవద్దని వర్కర్లు అతిథులను కోరుతున్నారు.

## భిన్నత్వంలో ఏకత్వం ప్రాధాన్యత
# యువతకు వివరించాలి

(మొదటి పేజీ తరువాయి)

భారతదేశ వైవిధ్యత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. దేశంలో భిన్నత్వంలో ఏకత్వంపై జరుగుతున్న దాడుల గురించి వారిని హెచ్చరించి, చరిత్రను తప్పుగా చూపే దుష్ట ప్రయత్నాలను అడ్డుకునేలా చేయాలని, అది మన భావితరాలకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. "ఈ సందర్భంగా దేశంలోని ఉపాధ్యాయులు తమ విద్యార్థులకు రాజ్యాంగ విలువల గురించి నిరంతరం తెలియజేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. సాధ్యమైనంత వరకు పాఠ్యాంశాల్లో రాజ్యాంగం ప్రాముఖ్యతను, రాజ్యాంగ ప్రవేశిక గురించి అవగాహన కల్పించేలా చేసేందుకు ప్రయత్నించాలి" అని అన్నారు.

# హైడ్రా పేరుతో వసూళ్లకు పాల్పడితే జైలు

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎమ్‌సీఓఆర్ ప్రాజెక్ట్స్ ఎల్ఎల్‌పీని నిర్మిస్తున్న బిల్డర్‌కు హైడ్రా పేరిట బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తి పై పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. హైడ్రా పేరిట బెదిరింపులకు పాల్పడుతున్న డాక్టర్ బండ్ల విప్లవ సిన్హా అనే వ్యక్తి పై బిల్డర్లు వాడల రాజేంద్రనాథ్, మంజునాథ్ రెడ్డి పిర్యాదు చేశారు. సోషల్ యాక్టివిస్ట్ , సోషల్ వర్కర్ అని బోర్డు పెట్టుకొని నిర్మాణం పనులు చూడడానికి వస్తున్న కస్టమర్లకు అసత్య ప్రచారం చేశాడు సదరు వ్యక్తి. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో దగ్గరి పరిచయం అని చెప్పి కలిసి దిగిన ఫోటోలు చూపి విప్లవ సిన్హా అనే వ్యక్తి వాట్సప్ కాల్ చేసి బెదిరింపులు పాల్పడుతున్నట్లు బిల్డర్లు తెలిపారు. పిస్తా హౌస్ వద్ద కలుద్దామని చెప్పి అక్కడికి పిలిచి హైడ్రా రంగనాథ్‌తో కలిసి దిగిన ఫోటోలు చూపిస్తూ, రంగనాథ్ తనకు బాగా దగ్గరని అమీన్పూర్‌లో ఎలాంటి విషయమైనా తననే అడుగుతారని బెదిరింపులకు పాల్పడ్డాడని బిల్డర్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. "మీ నిర్మాణం జోలికి రావద్దు అంటే తనకు 20 లక్షల రూపాయలు ఇవ్వాలి. లేదంటే హైడ్రా నందు ఫిర్యాదు చేస్తా, ప్రతిరోజు వార్తా పత్రికల్లో మీ నిర్మాణం గురించి తప్పుగా రాయిస్తా" అంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. బిల్డర్ల ఫిర్యాదుతో సదరు వ్యక్తిపై అమీన్‌పూర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

# పారిశుధ్య పనులు వేగవంతం
## - డిప్యూటీ సిఎం

**అమరావతి -సూర్య వాస్తవం:** వరద నీరు తగ్గుముఖం పట్టిన ప్రాంతాల్లో పారిశుధ్య పనులు వేగవంతం చేయాలని, సూపర్ క్లోరినేషన్ చేపట్టాలని పంచాయతీరాజ్‌శాఖ అధికారులను డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ ఆదేశించారు. వరదల పరిస్థితిపై అధికారులతో గురువారం ఆయన నివాసంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ.. అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం, దోమల బెడద తీవ్రంగా ఉన్నందున పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలన్నారు. స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేయాలని, అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం ఏలేరు రిజర్వాయరుకు వరద ముప్పుపై ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు.

**పవన్‌కల్యాణ్‌కు వైరల్ ఫీవర్**

డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌తోపాటు ఆయన కుటుంబ సభ్యులందరూ వైరల్ ఫీవర్, దగ్గుతో బాధపడుతున్నట్లు జనసేన పార్టీ కార్యాలయం వెల్లడించింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది.

# ఎన్నడూ చూడని జలప్రళయం..!

(మొదటి పేజీ తరువాయి)

అధికారులకు పూర్తి స్థాయిలో బాధ్యతలు అప్పగించారని తెలిపారు. డ్రోన్ల ద్వారా ఫుడ్ ప్యాకెట్లు అందించడం దేశంలోనే తొలిసారి అని వివరించారు. వరద సాయంపై బాధితులు సంతృప్తితో ఉన్నారని అన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తున్నాయని వివరించారు. ప్రకాశం బ్యారేజ్? 70 ఏళ్ల పురాతనమైందని తెలిపారు. మరింత వరద వచ్చినా...15 లక్షలు క్యూసెక్కుల వరద వచ్చినా తట్టుకునేలా ప్రకాశం బ్యారేజీని పటిష్టపరుస్తామని శివరాజ్ సింగ్ చౌహాన్ మాటిచ్చారు. ప్రకాశం బ్యారేజీ పటిష్టతపై కేంద్ర హెూం మంత్రి అమిత్ షాతో చర్చిస్తామని తెలిపారు. ప్రకాశం బ్యారేజీ పటిష్టతపై నిపుణులతో చర్చిస్తామని చెప్పారు. బుడమేరు సమీపంలో అక్రమ మైనింగ్ జరగడం వల్ల కూడా ఇబ్బందులు వస్తున్నాయని తెలిసిందని అన్నారు. ఏపీలో పెద్ద ఎత్తున పంటలు నష్టపోయాయని శివరాజ్ సింగ్ చౌహాన్ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర బృందాలు వరద నష్టంపై అంచనాలు వేస్తాయని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం ఫసల్ బీమా యోజనా పథకాన్ని పట్టించుకోలేదని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఫసల్ బీమా యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకుంటుందని తెలిపారు. వరద నష్టం అంచనాపై క్లారిటీ రాగానే కేంద్ర ప్రభుత్వం నుంచి సాయం అందిస్తామని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ హామీ ఇచ్చారు.

**2 రోజుల్లో 40 సెంటి మీటర్లు వర్షపాతం**

అనంతరం సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ... వాతావరణ మార్పుల వల్ల రెండు రోజుల్లో 40 సెంటి మీటర్లు వర్షపాతం ఈ ప్రాంతంలో పడిందని అన్నారు. బుడమేరు వద్ద పెద్ద ఎత్తున పైనుంచి నీరు వచ్చిందని తెలిపారు. 7 వేల నుంచి 10 వేల క్యుసెక్కుల కెపాసిటీ ఉన్న ప్రాంతంలో.. 36 వేల క్యుసెక్కులకు పైగా వరద వచ్చిందని వివరించారు. ప్రకాశం బ్యారేజ్?ను మరింత పటిష్టం చేయడంతో పాటు బండ్?లు మరింత పటిష్ఠం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇంట్లోని ప్రతి వస్తువు పాడై పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రేపు మిలటరీ వచ్చి బ్రీచ్?లను క్లోజ్ చేసే పనిలో సాయం చేస్తారని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

**2019లో బుడమేరు అభివృద్ధి పనులను వైసీపీ రద్దు చేసింది**

కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఏరియల్ సర్వే చేపట్టారని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. బుడమేరు గండ్లు పడిన ప్రాంతాన్ని కేంద్ర మంత్రి చూశారని అన్నారు. కృష్ణానదీ పరివాహక ప్రాంతమంతా వర్షాలు పడ్డాయని చెప్పారు బుడమేరు పొంగడంతో పలు కాలనీలు జలమయం అయ్యాయని అన్నారు. బుడమేరు వాగు ఆధునికీకరణ కోసం పనులు ప్రారంభిస్తే.. 2019లో వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని గుర్తుచేశారు. 15 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చినా తట్టుకునేలా ప్రకాశం బ్యారేజీని మరింత పటిష్టపరచాలని అధికారులను ఆదేశించారు. కృష్ణా నదీ కరకట్టలను మరింత బలంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సలహాలు, సూచనలు చేశారు. బుడమేరు గండ్లను పూడ్చేందుకు ఆర్మీ రంగంలోకి దిగుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**ముంపు ప్రాంతాల్లో చంద్రబాబు పర్యటన**

బుడమేరు కాల్వ ప్రక్షాళన చేపడతామని, గతంలోనే ఈ కాల్వ ఆధునీకరణకు నిధులు కూడా కేటాయించామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. గురువారం విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడు వద్ద ఏలూరు కాల్వ, బుడమేరు ముంపు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. బల్లకట్టుపై బుడమేరు దాటి ముంపు బాధితులను పరామర్శించారు. గండ్లు పడిన ప్రాంతాల్లో జరుగుతున్న పనులపై అధికారులతో చర్చించారు. దెబ్బతిన్న పంటల వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. గన్నవరం మండలం కేసరపల్లి వద్ద బుడమేరు కాల్వపై వరద ఉధృతిని పరిశీలించారు. బుడమేరులో వరద తగ్గినందున అధికారులు బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు. విజయవాడ మధురానగర్ రైల్వే బ్రిడ్జి వద్ద బుడమేరు వరదను పరిశీలించారు.

**రూ.1.50 కోట్ల విరాళం**

విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.1.50 కోట్ల విరాళాన్ని ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి అందజేశారు. ప్రకాశం జిల్లా శింగరాయకొండలోని పెరల్ డిస్టిల్లరీ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ తరఫున విజయవాడ కలెక్టర్ కార్యాలయంలో గురువారం ముఖ్యమంత్రిని కలసి విరాళం చెక్కును అందజేశారు. మాగుంట సుబ్బరామరెడ్డి అల్లుడు ఆనం శివకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.







**వరద ప్రభావిత ప్రాంతాల్లో నేటి నుంచి ఉచితంగా నిత్యావసర సరుకులు**

వరద ప్రభావిత ప్రాంతాల్లో శుక్రవారం నుంచి బాధితుల ఇళ్ల వద్దకే తీసుకెళ్లి నిత్యావసర సరుకులను పంపిణీ చేయనున్నట్లు మంత్రులు పి నారాయణ, పయ్యావుల కేశవ్, కింజరాపు అచ్చెన్నాయుడు, కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. వరద బాధితులకు సహాయం అందించే విషయంపై విజయవాడ కలెక్టరు కార్యాలయంలో మంత్రుల బృందం గురువారం అధికారులతో సమీక్ష నిర్వహించింది. రెవెన్యూ, మున్సిపల్, గ్రామ సచివాలయ సిబ్బందిని ఉపయోగించాలని అధికారులను మంత్రుల బృందం ఆదేశించింది. ఏఏ వార్డుల్లో ఎంతమంది బాధితులు ఉన్నారో వారి ఇళ్ల వద్దకే సహాయం అందించాలని స్పష్టం చేసింది. ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యంతోపాటు లీటరు పామాయిల్, కేజీ పంచదార, కేజీ పప్పు, 2 కేజీలు ఉల్లిపాయలు, 2 కేజీలు బంగాళాదుంపలు అందించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. రేషన్ కార్డులు లేని వారికి ఆధార్ కార్డులు ద్వారా గానీ థంబ్ ఇంప్రెషన్ ద్వారా గానీ పంపిణీ చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చామని చెప్పారు. గ్యాస్ కంపెనీలు కూడా సేవలందించేందుకు ముందుకు వచ్చాయన్నారు. ముంపు ప్రాంతాల్లో 12 సర్వీస్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గురువారం నుంచి సబ్సిడీ ధరలతో కూరగాయల విక్రయాలు మొదలయ్యాయన్నారు. విజయవాడలో ప్రస్తుతం వచ్చిన విపత్తు ఎన్నడూ లేదని, సిఎం చంద్రబాబు నేతృత్వంలో సహాయక చర్యలు పకడ్బందీగా జరుగుతున్నాయని మంత్రుల బృందం పేర్కొంది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్, మున్సిపల్‌శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ సింఘాల్, వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి రాజశేఖర్, వైద్యారోగ్యశాఖ ప్రధాన కార్యదర్శి ఎమ్‌టి కృష్ణబాబు, సిఎం కార్యదర్శి ప్రద్యుమ్న, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరు జి సృజన, విజయవాడ ఎంపి కేశినేని చిన్ని, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

**వరదలు తగ్గగానే ఆ ఆరుగురు పోలీసు అధికారులపై చర్యలు**

విజయవాడ వరదల్లో బందోబస్తు నిమిత్తం వీఆర్‌లో ఉన్న చాలా మంది పోలీసులకు బాధ్యతలు అప్పగించారు. ఇందులో నలుగురు ఐపీఎస్‌లు, ఇద్దరు డీఎస్పీలపై ఎమ్మెల్యేల నుంచి మంత్రుల వరకు అంతా ఫిర్యాదు చేస్తున్నారు. ఈ ఆరుగురు అధికారులు వరద సహాయక చర్యల్లో సరిగా పనిచేయలేదని, వారి ప్రవర్తన చూస్తే ఉద్దేశపూర్వకంగానే సహాయ నిరాకరణ చేశారని అంటున్నారు. బాధితుల ఆకలి తీర్చేందుకు ఎంతో చెమటోడ్చి ఆహారాన్ని తెప్పించినా ఆరుగురు పోలీసుల వల్ల సకాలంలో అన్నం ప్యాకెట్లను బాధితులకు అందజేయలేకపోయామని కొందరు మంత్రులు సీఎం చంద్రబాబుకు లిఖిత పూర్వకంగా సమాచారమిచ్చినట్లు తెలుస్తోంది. మంత్రుల నుంచి సమాచారం తెలుసుకున్న సీఎం ఆ అధికారులపై సీరియస్ అయినట్లు చెబుతున్నారు. పని చేయడం ఇష్టం లేకపోతే వెళ్లిపోవాలని, కావాలని ప్రభుత్వాన్ని ఇబ్బంది పెడితే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సివస్తుందని సీఎం హెచ్చరించినట్లు తెలుస్తోంది.. నలుగురు ఐపీఎస్‌లు, ఇద్దరు డీఎస్పీలు సరిగా పని చేయలేదని చెప్పేందుకు తగిన ఆధారాలు కూడా ప్రభుత్వం సేకరించినట్లు సమాచారం. ఈ పరిస్థితుల్లో ఐపీఎస్‌ల భవిష్యత్‌పై ఉత్కంఠ రేగుతోంది. ఇప్పటికే పని లేని శిక్షకు గురైన 16 మందిలో ఇద్దరిని ముంబై నటి కాదంబరి జెత్వాని కేసు వెంటాడుతోంది. మరో ముగ్గురిపై ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు కేసు పెట్టారు. ఇప్పుడు నలుగురు.. విజయవాడ ఎపిసోడ్‌లో పనిష్మెంట్ ఎదుర్కోక తప్పదంటున్నారు. మొత్తానికి 16 మంది ఏదో రకంగా ప్రభుత్వానికి దొరికిపోతుండటం.. వారిపై ప్రభుత్వం ఎలాంటి యాక్షన్ తీసుకుంటుందనే టెన్షన్ పోలీసు వర్గాల్లో కనిపిస్తోంది.

సూర్య వాస్తవం Truth of News http://www.suryavastavam.in

# సంపాదకీయం

## బుల్డోజర్ పాలిటిక్స్..!

బుల్డోజర్ పేరు మీరు చాలాసార్లు విని ఉంటారు. ముఖ్యంగా అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలు తొలగించినప్పుడల్లా బుల్డోజర్లతో కూల్చివేస్తున్నారు. బుల్డోజర్ ఒక శక్తివంతమైన యంత్రం. ఇది అందరికీ తెలుసు. బుల్డోజర్ 90ల పిల్లలకు కూడా ఇష్టమైన వాహనం. ఇది తవ్వకాలకు, చెత్తను తొలగించడానికి, ఆక్రమణలను తొలగించడానికి ఉపయోగిస్తారు. ఈ రోజుల్లో బుల్డోజర్ అనే పదం బాగా ప్రాచుర్యం పొందింది. అయితే దీని అసలు పేరు మీకు తెలుసా? బుల్డోజర్ గురించి చాలా మందికి తెలియని విషయాలు ఇక్కడ తెలుసుకుందాం..ప్రస్తుతం తెలంగాణలో ఈ బుల్డోజర్ ఫీవర్ కొనసాగుతోంది. బుల్డోజర్ చర్యకు సంబంధించి సుప్రీంకోర్టులో కేసు కూడా నడుస్తోంది. దీని తదుపరి విచారణ సెప్టెంబర్ 17, 2024న జరగనుంది. అయితే, ఈ బుల్డోజర్ వాహనం అసలు పేరు ఇది కాదని మీకు తెలుసా? ఇతర వాహనాలతో పోలిస్తే దీని మైలేజీని కూడా భిన్నంగా కొలుస్తారు.భారతదేశంలో అత్యధికంగా బుల్డోజర్లను విక్రయించే కంపెనీ జేసీబీ. కానీ చాలామంది బుల్‌డోజర్ అంటే జేసీబీ అని అర్థం చేసుకుంటారు. పసుపు రంగు బుల్డోజర్‌పై నలుపు రంగులో జేసీబీ బ్రాండ్ పేరు రాయడం సాధారణంగా కనిపిస్తూ ఉంటుంది.. ఇది కాకుండా ఇతర కంపెనీలు కూడా బుల్డోజర్లను విక్రయిస్తాయి. మార్కెట్లో అనేక రకాల బుల్డోజర్లు అందుబాటులో ఉన్నాయి. వాటి కెపాసిటీ, మైలేజీ, ధర మొదలైన వాటిలో తేడా ఉంటుంది. బుల్డోజర్ అసలు పేరు బ్యాక్‌హో లోడర్. బుల్డోజర్ లేదా బ్యాక్‌హో లోడర్ కోసం 'మైలేజ్' అనే పదాన్ని కొద్దిగా భిన్నంగా ఉపయోగిస్తారు. దేశంలో వివిధ రకాల బుల్డోజర్ యంత్రాలు పనిచేస్తాయి.మెషీన్‌లు వివిధ మోడల్‌లలో వస్తాయి.కార్లు లేదా బైక్‌ల మాదిరిగా కాకుండా వాటి మైలేజీని లీటర్‌కి కిలోమీటర్లలో లెక్కించరు. బదులుగా, బుల్డోజర్ ఒక గంటలో ఉపయోగించే డీజిల్ మొత్తాన్ని కొలుస్తారు. బుల్‌డోజర్‌కి మైలేజ్ ఎంత అనేది అది గంటసేపు నడిచినప్పుడు ఉపయోగించే డీజిల్ మొత్తాన్ని బట్టి నిర్ణయించబడుతుంది. బుల్‌డోజర్ జస్టిస్‌పై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. నిందితుడు అయినంత మాత్రాన ఇల్లు కూల్చివేయాలా అని కేంద్రాన్ని ప్రశ్నించింది. బుల్‌డోజర్ న్యాయాన్ని నిలదీస్తూ సుప్రీంకోర్టులో ఓ పిటిషన్ దాఖలైంది. పిటిషనర్ తరపున సీనియర్ అడ్వకేట్ దుశ్యంత్ దావే వాదించారు. దేశవ్యాప్తంగా ఈ బుల్‌డోజర్ న్యాయాన్ని అమలు చేయాలని చూస్తున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు. వెంటనే అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం ఈ న్యాయాన్ని తప్పుబట్టింది. నేరం చేసినంత మాత్రాన ఆ వ్యక్తి ఆస్తుల్ని ధ్వంసం చేయడం సరికాదని తేల్చి చెప్పింది. ఆ ఇంటి నిర్మాణం అక్రమం అని తేలినప్పుడే ధ్వంసం చేయాలని స్పష్టం చేసింది. దీనిపై కచ్చితంగా కొన్ని మార్గదర్శకాలు జారీ చేస్తామని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అక్రమ నిర్మాణాలు అని తేలినప్పుడు ముందు నోటీసులు ఇవ్వాలని, వాళ్లు స్పందించని పరిస్థితుల్లో చట్టానికి లోబడి ధ్వంసం చేయాలని తేల్చి చెప్పింది. "ఇళ్లు కూల్చివేయాలంటే అంత కన్నా ముందు కచ్చితంగా కొన్ని మార్గదర్శకాలు పాటించాలి. కేవలం ఓ నేరం చేసినంత మాత్రాన ఇల్లు కూల్చేస్తారా. ఒకవేళ అది అక్రమ నిర్మాణం అని తేలితే పరవాలేదు. కానీ కేవలం నిందితుడు అన్న కారణానికి ఇల్లు కూల్చివేస్తామనడం మాత్రం సరికాదు. ఈ విషయంలో కచ్చితంగా ఓ విధానాన్ని అనుసరించాలి. మున్సిపల్ చట్టాలను ఉల్లంఘిస్తేనే కూల్చివేస్తున్నామని మీరు చెబుతున్నారు. అయితే...అందుకు సంబంధించిన ఆధారాలన్నీ తప్పకుండా ఉండాలి"– సుప్రీంకోర్టు ధర్మాసనం . పిటీషనర్ల తరపున అడ్వకేట్ దుశ్యంత్ దావే, సీయూ సింగ్ కోర్టులో తమ వాదనలు వినిపించారు. ఢిల్లీలోని జహంగీర్‌పురిలో చేపట్టిన కూల్చివేతల గురించి ప్రస్తావించారు. 50,60 ఏళ్ల క్రితం కట్టిన ఇళ్లనూ కూల్చివేస్తున్నారని చెప్పారు. కొన్ని కేసులనూ ఈ సందర్భంగా ఉటంకించారు. ఇటీవల రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో ఓ ఘటన జరిగింది. ఓ విద్యార్థి తోటి విద్యార్థిని కత్తితో పొడిచాడు. ఇది రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. వెంటనే అధికారులు ఆ నిందితుడి ఇల్లు కూల్చి వేశారు. దీనిపైనే అడ్వకేట్స్ అభ్యంతరం వ్యక్తం చేశారు. "కొడుకు తప్పు చేస్తే తండ్రి కట్టుకున్న ఇల్లుని కూల్చివేయడమేంటి" అని ప్రశ్నించారు. ఇది సరికాదని స్పష్టం చేశారు. నేరస్థులు అని నిర్ధరణ అయినప్పటికీ ఇళ్లు కూల్చివేసే హక్కు లేదని తేల్చి చెప్పారు. ఇప్పటికే ఈ బుల్‌డోజర్ జస్టిస్‌పై ఎన్నో వివాదాలు కొనసాగుతున్నాయి. ఇదేం న్యాయం అని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మద్దతునిచ్చే వాళ్లు ఉన్నప్పటికీ అదే స్థాయిలో వ్యతిరేకత కూడా వ్యక్తమవుతోంది. మరో వైపుమాజ్ వాదీ పార్టీ 2017లో అధికారంలోకి వస్తే అన్ని బుల్డోజర్లను గోరఖ్‌పూర్ వైపు నడిపిస్తామని అఖిలేష్ యాదవ్ మంగళవారంనాడు జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో వ్యాఖ్యానించారు. యోగి ఆదిత్యనాథ్ సొంత నియోజకవర్గం గోరఖ్‌పూర్ కావడంతో ఈ వ్యాఖ్యలు సంచలనమయ్యాయి. అఖిలేష్ హెచ్చరికలను యోగి ఆదిత్యనాథ్ బుధవారంనాడు జరిగిన ఒక కార్యక్రమంలో తిప్పికొట్టారు. బుల్డోజర్ నడపడానికి ధైర్యం, తెలివితేటలు, దృఢ సంకల్పం ఉండాలని, ఆ లక్షణాలేవీ యాదవ్‌లో లేవని అన్నారు. "అందరి చేతులు బుల్డోజర్ నడపడానికి పనికి రావు. దానికి ధైర్యం, తెలివితేటలు (దిల్, దిమాగ్) ఉండాలి. సమర్థత, దృఢ సంకల్పం ఉన్నవాళ్లే బుల్డోజర్ నడపగలరు.

అల్లర్లు సృష్టించేవారి ముందు మోకరిల్లేవారు బుల్డోజర్ ముందు నిలవలేరు" అని కౌంటర్ ఇచ్చారు.అఖిలేష్ యాదవ్‌ను 'టిప్పు' అనే నిక్‌నేమ్‌తో యోగి సంబోధిస్తూ, టిప్పు ఇప్పుడు సుల్తాన్ కావాలని ప్రయత్నిస్తున్నారంటూ చురకలు వేశారు. 2017లో బీజేపీ అధికారంలోకి రాకముందు యూపీలో 'ఆటవికపాలన' ఉండేదన్నారు. అఖిలేష్ యాదవ్, ఆయన అంకుల్ శివపాల్ యాదవ్‌లు బలవంతపు వసూళ్లు చేసేవారని, ఏరియాలు పంచుకుని మనీ లూటీలకు పోటీ పడేవారని ఎద్దేవా చేశారు.

# బోరుమంటున్న బెజవాడ

## వందల కోట్ల రూపాయల నష్టం

**విజయవాడ-సూర్య వాస్తవం**

అవును విజయవాడకు వచ్చిన కష్టం మామూలుది కాదు. వాణిజ్య రాజధానిగా ఉన్న విజయవాడ గత నాలుగు రోజుల నుంచి వ్యాపారాలన్నీ కోల్పోయాయి. ఒకటి కాదు రెండు కాదు.. వందల కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది. నష్టం అంచనా వేయడానికి కూడా కూడా అవకాశం లేకుండా పోయింది. నాలుగు రోజుల నుంచి పడిన భారీ వర్షాలు... ప్రకాశం బ్యారేజీ నుంచి పదకొండు లక్షల క్యూసెక్కుల నీరు ఒక్కసారిగా విడుదల కావడంతో విజయవాడ సగం మునిగిపోయింది. మునగడం అంటే మామూలుగా కాదు... నీళ్లలోకి నీరు చేరింది. మొదటి అంతస్తులోకి కూడా నీరు వచ్చిందంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో చెప్పకనే తెలుస్తుంది. విజయవాడ అంటేనే ముందుగానే గుర్తుకు వచ్చేది లారీలు. లారీలు, బస్సులు ఎక్కువగా తిరుగుతుంటాయి. ఈ బిజినెస్ పూర్తిగా పడిపోయింది. లారీలు సరుకులను తీసుకుని ఇతర రాష్ట్రాలకు వెళ్లి వస్తుంటాయి. కొన్ని వేల సంఖ్యలో లారీలు నాలుగు రోజులు స్టాండ్ లలోనే ఉన్నాయి. దీంతో తమకు తీవ్రస్థాయిలో నష్టం వాటిల్లిందని లారీ యజమానుల సంఘం చెబుతుంది. ఒక్క లారీ కూడా కదలలేని పరిస్థితి. రహదారులన్నీ జలమయం కావడంతో పాటు జాతీయ రహదారులపైకి కూడా నీరు చేరడం, అనేక చోట్ల గండ్లు పడటంతో లారీలన్నీ నిలిచిపోయి తమకు లక్షల రూపాయల్లో నష్టం తెచ్చిపెట్టిందని, దీనిని పూడ్చేదెవరని వారు ప్రశ్నిస్తున్నారు. ఇక ప్రయివేటు బస్సులు కూడా అంతే. ప్రయివేటు బస్సు సంస్థలు విజయవాడ కేంద్రంగా ఎక్కువగా తిరుగుతున్నాయి. ట్రావెల్స్ సంస్థలు అన్నీ నాలుగు రోజులు మూతపడ్డాయి. ఇతర రాష్ట్రాలకు వెళ్లే బస్సులు పూర్తిగా నిలిచిపోవడంతో తమకు తీవ్రంగా నష్టం వాటిల్లిందని చెబుతున్నారు. ఇక కాళేశ్వరరావు మార్కెట్ కోస్తాంధ్రలోనే అతి పెద్ద మార్కెట్. హోల్ సేల్ వ్యాపారాలున్నాయి. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల నుంచి చిరు వ్యాపారులు వచ్చి ఇక్కడ కొనుగోలు చేసుకుని వెళుతుంటారు. కానీ ఆ మార్కెట్ పూర్తిగా నాలుగు రోజుల నుంచి మూతపడి పోయింది. వ్యాపార సంస్థలు గేట్లుకూడా తెరవడం లేదు. ఈ నష్టం కోట్లలో ఉంటుందని హోల్‌సేల్ వ్యాపారులు చెబుతున్నారు. విజయవాడ ఫుడ్ బిజినెస్ కు ఫేమస్. పర్యాటకులతో పాటు ప్రతి రోజూ విజయవాడకు వచ్చే వారితో హోటళ్లన్నీ కళకళలాడుతుంటాయి. కానీ భారీ వర్షాలు, వరదలతో ఈ బిజినెస్ కూడా పూర్తిగా దెబ్బతినింది. దాదాపు ప్రతి హోటల్



లో ఇదే పరిస్థితి. కనీసం పట్టుమని పది మంది కూడా హోటల్ కు వచ్చి భోజనం చేయలేదని వారు చెబుతున్నారు. ఇక లాడ్జీలు మాత్రం కొంత నిండిపోయాయి. విల్లాల్లోకి, పెద్ద పెద్ద అపార్ట్‌మెంట్లలోకి వరద నీరు రావడం, విద్యుత్ సౌకర్యం లేకపోవడం, మంచి నీటి సౌకర్యం కూడా లేకపోవడంతో విజయవాడకు చెందిన సంపన్నులు మాత్రం లాడ్జిలకు వచ్చి తలదాచుకున్నారు. నేడు నీరు తగ్గడంతో వారి ఇళ్లకు వెళ్లిపోతున్నారు. మొత్తం మీద బెజవాడలో వ్యాపారాలు దారుణంగా దెబ్బతిన్నాయి.

### నాలుగు రోజుల నరకం

ఎన్నడూ చూడని బాధలను గత నాలుగు రోజుల నుంచి విజయవాడ ప్రజలు చూశారు. ఒకరకంగా నరకాన్ని అనుభవించారు. తినడానికి తిండి లేదు. తాగడానికి నీరు లేదు. అంత వరదలోనూ వర్షం కురవాలని కోరుకున్నవారు అధికంగా ఉన్నారంటే అతిశయోక్తి కాదు. ఎందుకంటే వర్షపు నీటితోనైనా తమ గొంతులను తడుపుకుందామన్న భావన వారిలో కలిగింది. బాధితులు ఇప్పుడు బయటకు వచ్చి తాము పడ్డ బాధలు చెబుతుంటే కన్నీరు ఆగడం లేదు. అందుకే బెజవాడను వదలి వెళ్లిపోతున్నామని చెబుతున్నారు. మరోవైపు చిన్న పిల్లలు పాల కోసం ఏడుస్తున్నారు. వారిని ఓదార్చడం ఎవరి వల్ల కావడం లేదు.మానవ తప్పిదమే కాదు. ఎందుకంటే విజయవాడలో ఇంత స్థాయిలో ఎప్పుడూ భారీ వర్షాలు పడలేదు. అయితే ప్రభుత్వం కూడా సరైన సమయంలో ప్రజలను అప్రమత్తం చేయకపోవడం కూడా ఒక తప్పుగానే చూడాలి. మరో వైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నుంచి కింది స్థాయి ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారుల నుంచి కింది స్థాయి సిబ్బంది వరకూ కష్టపడ్డారు. వారిని ఓదార్చేందుకు ప్రయత్నించారు. భరోసా కల్పించడంలో సక్సెస్ అయ్యారు. అయితే కొన్ని ప్రాంతాలకు ఆహార పదార్థాలను, మంచినీటిని, పాలను అందించలేకపోయారు.

ఇందుకు అధికారుల తప్పిదమో, ప్రభుత్వ వైఫల్యమో అని చెప్పలేం.ఎందుకంటే అధికారంలో ఎవరున్నా ఇదే పరిస్థితి ఉంటుంది. అలాగే అధికారుల్లో కూడా అంతే. ప్రభుత్వాలతో పనిలేదు. వారి విధి నిర్వహణలో భాగంగా తమకు అప్పగించిన డ్యూటీని చేస్తారు. కానిస్టేబుల్ నుంచి రెవెన్యూ ఉద్యోగి వరకూ ఎవరైనా బాధితులకు సాయం చేయాలనే ఉంటుంది. కానీ సహకరించని పరిస్థితులు ఉంటాయి. బుడమేరు పొంగి కొన్ని ప్రాంతాలకు బోట్లు కూడా వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి. దాదాపు ఎనిమిది అడుగుల నీరు రావడంతో శివారు ప్రాంతాలకు ఆహార పదార్థాలను చేరవేయలేకపోయారు. అందుకు కారణం మొదటి రోజు బోట్లు అందుబాటులో లేకపోవడం. రెండో రోజు మర బోట్లు వచ్చినా అవి అన్ని ప్రాంతాలకు చేరుకోలేకపోవడంతో ఫుడ్ మెటీరియల్ ను చేర్చలేకపోయామని చెబుతున్నారు. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే.. బాధితుల సంఖ్య. ఇది మూడున్నర లక్షల మంది. మూడున్నర లక్షల మందికి ప్రతి రోజూ ఆహార పదార్థాలను, తాగేందుకు నీటిని అందించాలంటే మానవ సాధ్యం కాదు. అందరినీ ఒక చోట చేర్చగలిగితే వారికి భోజనం అందించవచ్చు. కానీ వారి ఇళ్లకు వెళ్లి అందించాలంటే అది ఎవరివల్లా కాదని ఒక సీనియర్ ఐపీఎస్ అధికారి వ్యాఖ్యానించడం పరిస్థితికి అద్దం పడుతుంది. ఇప్పుడు బెజవాడ తేరుకుంటుంది. మరోసారి భారీవర్షాలు పడతాయని హెచ్చరించడంతో ఇళ్లను వదిలేసి గుంటూరు పరిసర గ్రామాలకు వెళ్లి తలదాచుకుందామని లక్షల మంది బెజవాడను ఖాళీ చేసి వెళుతున్న దృశ్యాలు ఇప్పుడు కనిపిస్తున్నాయి. భారీ వరదలు కన్నీటిని కుటుంబాలకు మిగిల్చింది. నష్టం ఎంత జరిగిందన్నది మాత్రం అంచనాకు కూడా అందడం లేదు.

# మళ్లీ బుడమేరు టెన్షన్




**విజయవాడ-సూర్య వాస్తవం**

బుడమేరులో మళ్లీ వరద ఉద్ధృతి పెరుగుతోంది. పలుచోట్ల గండ్లు పడటంతో అధికార యంత్రాంగం వెంటనే అప్రమతమైంది. యుద్ధప్రాతిపదికన గండ్లు పూడ్చే ప్రయత్నాల్లో అధికారులు ఉన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో? మంత్రి లోకేశ్ ఈ పనులను పర్యవేక్షిస్తున్నారు.బుడమేరులో వరద ఉద్ధృతి పెరగటంతో విజయవాడ నగరంలోని ముంపు ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మళ్లీ జక్కంపూడి, సింగ్ నగర్ ప్రాంతాలకు వరద నీరు చేరే అవకాశం ఉందని తెలుస్తోంది. శాంతినగర్ గండిని పూడ్చే పనులు ముమ్మరమయ్యాయి.ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో బుడమేరు గండి పూడ్చే పనులను మంత్రి నిమ్మల రామానాయుడు కలిసి లోకేశ్ పరిశీలించారు. అధికారులు, సిబ్బంది అవిశ్రాంతంగా పనిచేసి మొదటి గండి పూడ్చారు. గత ఐదేళ్లలో కనీస మరమ్మత్తుల పనులు కూడా చెయ్యకపోవడమే గండ్లు పడటానికి ప్రధాన కారణమని అధికారులు వివరించారు. వీలైనంత త్వరగా గండ్లు పూడ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్ష చేశారు.ఆ తర్వాత బుడమేరు గండి పూడ్చే పనులను డ్రోన్ లైవ్ ద్వారా కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మంత్రి లోకేశ్ పర్యవేక్షించారు. క్షేత్రస్థాయిలో ఉన్న మంత్రి నిమ్మల రామానాయుడుతో సమన్వయం చేసుకుంటూ పనులు వేగవంతమయ్యేలా చూస్తున్నారు. ప్రధానంగా 2,3 వంతెనల వద్ద పడిన గండ్ల నుంచే వరద నీరు అజిత్ సింగ్ నగర్లోకి ప్రవేశిస్తోంది.ఈ నేపథ్యంలో వీటిని పూడ్చి వేయడమే లక్ష్యంగా మొత్తం యంత్రాంగం అంతా పనిచేస్తోందని మంత్రి లోకేశ్ తెలిపవిజయవాడకు బుడమేరు చాలా సమస్యగా తయారైందన్నారు సీఎం చంద్రబాబు. చిన్న చిన్న వాగులన్నీ కలిసి బుడమేరు పెద్దదిగా మారిందని చెప్పారు. "బుడమేరును గత ప్రభుత్వం పట్టించుకోలేదు. అటు కృష్ణానది, ఇటు బుడమేరు రెండూ కలిసి విజయవాడను ముంచెత్తాయి. గత ఐదేళ్లపాటు ఏం చేశారని వైసీపీ నేతలను ప్రశ్నిస్తున్నాం. వాగులను కబ్జా చేయడమే ఈ దుస్థితికి కారణం. ఆఖరికి పోలవరం కాలవలోనూ మట్టి తవ్వేశారు. ఇంత చేసి, ఇప్పుడు ఎదురు దాడి చేస్తున్నారు. బుడమేరు నీరు కొల్లేరు, కృష్ణానదికి వెళ్లేలా చర్యలు తీసుకుంటాం. బుడమేరు ప్రవాహ దారిలో కాలువలు, వాగుల్లో కబ్జాలు తొలగిస్తాం. ఇలాంటి విపత్తులను అందరూ సమిష్టిగా ఎదుర్కోవాలి. వరద బాధితులు అందరికీ న్యాయం చేస్తాం" అని స్పష్టం చేశారు.ప్రైవేటు బోట్లు వాళ్ళు డబ్బులు వసూలు చేస్తే కేసులు పెడతామని చంద్రబాబు హెచ్చరించారు. అరెస్ట్ లు కూడా చేపిస్తామన్నారు. కూరగాయలు, నిత్యావసర వస్తువులు అధిక ధరకి అమ్మితే, కఠిన చర్యలు ఉంటాయన్నారు. రేపటి నుంచి ప్రభుత్వమే తక్కువ రేటుకి కూరగాయలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని ప్రకటించారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలం అన్యాక్రాంతం కాకుండా చూడాలి

## - తహశీల్దార్‌కు ఫిర్యాదు



**వీరబల్లి -సూర్యవాస్తవం:** ప్రభు త్వ జూనియర్ కళాశాల 1/06/ 2021న వీరబల్లిలో ప్రారంభిం చారు. అప్పటి స్థల సేకరణ కోసం 12 మంది దాతలు ముం దుకొచ్చి 11.20 ఎకరాల భూమిని కళాశాల పేరిట రిజి స్టర్ చేయించి ఇచ్చారు. తద నంతరం 2002వ సంవత్సరం ప్రభుత్వ నిధులతో కళాశాల ప్రహరీ గోడ ఏర్పాటు చేశారు అప్పటి స్థానిక కాంట్రాక్టర్ ఇప్పుడు ప్రజెంట్ వీరబల్లి మండల అధ్యక్షులు గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి ఖచ్చితమైన కొలతలు తీసుకుని ప్రహరీ గోడ ఏర్పాటు చేశారు. స్థానికంగా రేటు పెరగడం తో గతంలో స్థలదాతలైన వ్యక్తులు కొంతమంది చనిపోగా మరి కొంతమంది ఉన్నారు స్థలదాతలైన వారి వారసులు కొంతమంది వచ్చి తమరికి కంప్లైంట్ చేయడం జరిగింది. ఇంకా మా భూమి ఉందని ఎక్కడుందో తేల్చాలని చెప్పడంతో తమ సిబ్బంది వీఆర్వో స్థానిక రెవిన్యూ సిబ్బంది వచ్చి జూనియర్ కళాశాల కాంపౌండ్ లోపల పోలు పుచ్చడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ కు రాతపూర్వకంగా ఎటువంటి నోటీసు ఇవ్వకుండా చట్టపకారం నోటీసు ఇచ్చిన తర్వాత మూడు నెలలు గడువిచ్చి అది కళాశాల భూమో కాదో తెలు సుకొని తర్వాత పోలు నాటడం జరుగుతుంది. అటువంటి ప్రక్రియ పూర్తి చేయ కుండా చేయడం సరైన పద్ధతి కాదని వెంటనే కళాశాల ఆవరణంలో ఉన్న పోలు తొలగించాలని కళాశాల భూమి కొలిచి హద్దులు నిర్ణయించాలని విన్న వించుకుంటున్నాము. ఇలా చేయని యెడల జిల్లా వ్యాప్తంగా విద్యార్థి సంఘాల తో ప్రజా సంఘాలతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నామని అన్నారు.

# వినాయక చవితికి కొండెక్కిన ధరలు

## - కట్టడి చేసే వారే లేరా..?



**రైల్వేకోడూరు - సూర్యవాస్తవం:** రైల్వే కోడూరు పట్టణంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని నిత్యావసర సరుకులు, వినాయక సామగ్రి, పూర్తి స్థాయిలో ఆకాశాన్ని అంటుతున్నాయిని స్థానికులు ఆరోపి స్తున్నారు. ముందు గానే కరువు సమయాన్ని చవిచేస్తున్న ప్రజలకు పండ గలను పురస్కరించుకొని వ్యాపారస్తులు అత్యధిక రేట్లకు అమ్మడం కడు శోచనీయమని ప్రజలు వేడు కుంటున్నారు. అయితే ఈ ధరలను ఎవరు అరికట్టే వారే లేరని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. బస్టాండ్ ఎన్టీఆర్ సర్కిల్ నుండి తోల్ గేట్ వరకు పూర్తిస్థాయిలో రోడ్డు ఇరుపక్కల ఉన్న, చిన్న చిన్న అంగళ్లలో పూర్తిస్థాయిలో అధికరేట్లకు అమ్ముతూ యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా పప్పు దినుసులు నూనె తదితర వస్తువుల రేట్లు కూడా భారీగా అమ్మడం అత్యంత దారుణమని ప్రజలు అంటు న్నారన్నారు. ప్రతి పండుగకు వర్తక వ్యాపారస్తులు అధిక రేట్లకు అమ్మడం పూర్తిస్థాయిలో వాటిని నివారించడంలో అధికారులు పట్టీ పట్టనట్లు వ్యవహరించడం చాలా ఘోరమని మధ్యతరగతి ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పండగ సమయంలో సంబంధిత ధరల నియంత్రణ అధికారులు ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోడూరు స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

# బీసీ భవనాన్ని సందర్శించిన కలెక్టర్ లోతేటి శివశంకర్





**కడప - సూర్య వాస్తవం ప్రతినిధి:** కడప ఓల్డ్ రిమ్స్‌లో ఉన్నటువంటి బీసీ భవనాన్ని కలెక్టర్ లోతేటి శివ శంకర్ పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇవ్వడం,, అలాగే సహాయ సహకారాలు అందించేందుకు హామీ ఇవ్వడం జరిగింది.. మా ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన కలెక్టర్ లోతేటి శివ శంకర్ కి, బీసీ సంక్షేమ అధికారి ఎం.భరత్ కుమార్ రెడ్డికి, బీసీ సంక్షేమ సంఘం తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పాల్గొన్న ముఖ్య నాయకులు...అధ్యక్షులు బత్తల లింగమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ము లకాని త్రివిక్రమ్ యాదవ్, ట్రెజరర్ ఎం శ్రీనివాసులు, ముఖ్య సలహాదారులు స్.ఖాదర్ బాషా, రాష్ట్ర ఉపాధ్యక్షులు నటరాజ్, రాష్ట్ర మహిళా నాయకురాలు టీ.జయశ్రీ, జిల్లా ఉపా ధ్యక్షులు కళ్యా సుధాకర్, పస్తం అంజి, ఆర్ల గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సిరి ఉసిరి

## - సైజులో చిన్నది ప్రయోజనాలు మెండు



**ప్రొద్దుటూరు- సూర్యవాస్తవం:** ఆరోగ్య సిరి ఉసిరి అని, సైజులో చిన్నది ప్రయోజనాలు మెండు అని చెబుతారు. మరి ఇందులో నిజమెంతో తెలుసుకుందామా.... భారతీయ ఆధ్యాత్మిక చింతనతో పాటు వైద్యం లోనూ ఉసిరికకు ఎంతో ప్రాముఖ్యమైన స్థానం ఉంది. హిందూ ధర్మం ఉసిరి చెట్టును పవిత్రంగా భావిస్తుంది. రోగాల బారి నుంచి కాపాడేందుకు శరీరంలో రోగనిరోధకశక్తిని పెంచేందుకు ఎంతో కీలకమైన విటమిన్ సి ఉసిరిలో అత్యధికంగా ఉంది. నారింజ పండులో కంటే దాదాపు 32 విటమిన్ సి ఇందులో ఉందంటే ఆశ్చర్యం కలిగించక మానదు. విటమిన్ సి లోపం లో వచ్చే చిగుళ్ల రక్తస్రావం చిగుళ్ళు రంగు మారడం వంటివి రోజు ఉసిరి ఆహారంలో తీసుకోవడం ద్వారా నివారించవచ్చు. వీళ్ళ లోపాలను సరిచేసి జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. తద్వారా శరీరం నుంచి అదనపు నీరు లవణాలను తొలగించేలా సహాయపడు తుంది. ఇందులో ఉండే ఫీజు ఆకలిని తగ్గించి తినే ఆహారం మోతాదును కూడా క్రమేపి క్రమబద్ధం చేస్తుంది మలబద్ధకాన్ని తగ్గిస్తుంది, ఫలితంగా సహజంగానే అధిక బరువు తగ్గిపోతుంది. దీంతో మీరు చురుగ్గా తయారవుతారు. కంటి చూపుకు ఎంతో మేలుకంటి చూపు సమస్యలు ఉసిరి గణనీయంగా తగ్గిస్తుంది. ఇందులో ఉన్న విటమిన్ సి రేటిన ప్రభావం చూపి సమస్య తీవ్రతను తగ్గిస్తుంది కాల్షియం ఫాస్పరస్ ఐరన్ కూడా ఎక్కువగా ఉన్నాయి ఫైబర్ కూడా ఇందులో తగినంతగా ఉంటుంది.

**దయాబెటిస్ అదుపులో వుంటుంది**

షుగర్ వ్యాధిని అదుపులో ఉంచేందుకు ఉసిరి దివ్య ఔషధంగా పనిచేస్తుంది. ఇందులో ఉండే క్రోమియం షుగర్‌ను అదుపులో ఉంచేందుకు తోడ్పడుతుంది. గుండె కవాటాలు మూసుకుపోకుండా క్రోమియం నివారిస్తుంది.

**అధిక బరువు నివారిస్తుంది**

అధిక బరువుతో బాధపడేవారికి.. ఉసిరి ఎంతగానో సహాయపడుతుంది. ఉసరిలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఫైబర్ కారణంగా.. త్వరగా ఆకలి వేయకుండా ఉంటుంది. మీరు ఎక్కువ ఆహారం తీసుకోకుండా ఉంటారు. ఉసిరిలోని పోషకాలు గట్ హెల్త్‌కు మంచిది. జీర్ణ సమస్యలు లేకుండా బాగా జీర్ణం అవ్వడానికి కూడా ఉసిరి మనకు మేలు చేస్తుంది. 2015 లో చేసిన స్టడీ ప్రకారం.. ఉసిరి తరచుగా తీసుకుంటే.. త్వరగా బరువు తగ్గుతారు. బెల్లీ ఫ్యాట్ కూడా కరుగుతుంది.

**ఇమ్యూనిటీని పెంచుతుంది**

ఉసిరిలో విటమిన్ సీ అధికంగా ఉంటుంది. ఉసిరి రోజు మన డైట్‌లో చేర్చుకుంటే.. ఇమ్యూనిటీ పెరుగుతుంది. అలానే ఉసిరిలో యాంటీ ఇన్ఫమెంటరీ గుణాలు, యాంటీ గ్లైసమిక్ గుణాలు కూడా ఉన్నాయి. దీనిలో ఫైబర్, మినరల్స్, ప్రోటీన్స్ కూడా సమృద్ధిగా ఉంటాయి. ఈ పోషకాలు మన శరీరంలో రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తాయి.

**ఉసిరి వినియోగించే విధానం**

ఉసిరిని ఏ విధంగా అయినా తీసుకోవచ్చు. కొంతమంది ఉసిరి కాయను పచ్చిగా తింటారు, మరికొందరు ఉసిరి ని ఎండబెట్టి పొడి చేసుకుని తీసుకుంటారు. పచ్చడిని కూడా చేసుకుని తీసుకోవచ్చు ఇలా ఎవరికి నచ్చిన విధంగా వాళ్ళు ఉసిరిని తీసుకోవచ్చు. ఉసిరిని మిగతా కూరగాయలతో పాటు కలిపి జ్యూస్‌గా చేసుకుని కూడా తీసుకోవచ్చు.ఉసిరి జ్యూస్ తయారు చేయడానికి.. రెండు కాయలు తీసుకుని ముక్కలు కట్ చేసుకోండి. ఈ ముక్కలు మిక్సీ జార్‌లో వేసి నీళ్లు పోసి బ్లెండ్ చేసుకోండి. జ్యూస్ రెడీ అయిన తర్వా దానిలో కొంచె బ్లాక్ సాల్ట్, తేనె వేసుకుని తాగండి. ఈ జ్యూస్‌ను ఎప్పటికప్పుడు రెడీ చేసుకుని తాగితేనే మంచిది.

# రామాపురంలో కుంగిన భూమి

## - ఆందోళనలో బాధిత రైతు



**దువ్వూరు- సూర్యవాస్తవం :** దువ్వూరు మండలంలోని చింతకుంట గ్రామపంచాయతీ పరిధిలోని రామాపురం గ్రామ పొలంలో గురువారం వ్యవ సాయ భూమి 6 అడుగుల లోతు కుంగిపోయింది. పెద్ద బావిలా వృత్తాకారంలో సాగు భూమి కుంగిపోవడంతో బాధిత రైతు మాను కొండు శివ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతానికి అక్కడ ఎలాంటి పంట చేయలేదన్నారు. 2019లోనూ ఇదే భూమి కుంగిందని. అప్పట్లో దాన్ని పూడ్చేందుకు 50 వేలు రూపాయలు ఖర్చు అయిందని ఆ రైతు తెలిపారు. అసలు ఇలా భూమి ఎందుకు కుంగిపోతుంతో అధికారులు, శాస్త్రవేత్తలు పరిశీలించి విషయం ఏమిటో తెలియపరచాలని బాధిత రైతు కోరుతున్నారు. అందుకు జిల్లా ఉన్నతాధికారులు స్పందించాల్సి ఉంది.

# ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి

## - వేడుకలలో మాజీ డిప్యూటీ మేయర్ ఆరి ఫుల్లా



**కడప- సూర్యవాస్తవం ప్రతినిధి :** మంగళగిరిలోని ఖురేషి సంఘం రాష్ట్ర కార్యాల యంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఘనంగా నిర్వహిం చారు. ఖురేషి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, కడప మాజీ డిప్యూటీ మేయర్ అరిఫుల్లా ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఖురేషి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,కడప మాజీ డిప్యూటీ మేయర్ అరిఫుల్లామాట్లాడుతూ సర్వేపల్లి రాధకృష్ణన్ 1888 సెప్టెంబర్ 5వ తేదీన తమిళనాడులో జన్మించారన్నారు. సర్వేపల్లి రాధకృష్ణన్ జన్మదిన్నాని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటారన్నారు. భారతదేశ తాత్వాన్ని అర్థం చేసుకోవడానికి ఒక సంస్కృతిక చికిత్సగా సర్వేపల్లి రాధకృష్ణన్ భావించారన్నారు. సర్వేపల్లి రాధకృష్ణన్ 1952 నుంచి 1962 మధ్య మొట్ట మొదటి ఉప రాష్ట్రపతి గా పనిచేశారని తెలిపారు. 1962 నుంచి 1967వరకు మనదేశానికి రెండవ రాష్ట్రపతిగా పనిచేశారన్నారు. సర్వే పల్లి రాధకృష్ణన్ రవీంద్రనాథ్ ఠాగూర్ ఫిలాసఫీ అనే మొట్టమొదటి పుస్తకాన్ని 1931వ సంవత్సరంలో బ్రిటిష్ ప్రభుత్వం సర్ అనే బిరుదును ఇచ్చిందన్నారు. 1954 సంవత్సరంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన భారత రత్నపురస్కారం లభించింద న్నారు. 1963 సంవత్సరంలో ఆర్డర్ ఆఫ్ మెరిట్లో సర్వేపల్లి రాధకృష్ణన్ సభ్యత్వం తో గౌరవించబడ్డారన్నారు. సర్వేపల్లి రాధకృష్ణన్ 1975 ఏప్రిల్ ఒకటో తేదీన మద్రాస్‌లో మరణించారన్నారు. ఈ కార్యక్రమంలో షౌకత్, భారత్, లక్ష్మణ్, సుభాని, వాజీ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# గురువు జ్ఞానాన్ని అందించే కల్పతరువు

## - భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు



**మైదుకూరు- సూర్యవాస్తవం:** గురువు జ్ఞానాన్ని అందించే కల్పతరువు అని ప్రముఖ సాహితీవేత్త భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత, విద్వాన్ డాక్టర్ గాను గపెంట హనుమంతరావు పేర్కొన్నారు. గురుపూజోత్సవం సందర్భంగా గురు వారం అన్నమాచార్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ సైన్సెస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొనే విద్యార్థులకు సందేశం ఇచ్చారు. సర్వేపల్లి రాధా కృష్ణన్ కేవలం ఉత్తమ గురువే కాక ,సర్వజన వందనీయుడని కొని యాడారు. రాధాకృష్ణన్ ఆశయాలను నెరవేర్చడమే, మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ప్రభుత్వం విద్యారంగానికి వార్షిక బడ్జెట్లో అధిక నిధులను కేటాయించి, తగిన న్యాయం చేయాలని కోరారు. అనంతరం కళాశాల తరపున హనుమంతరావును శాలువా, జ్ఞాపిక, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ సుధాకర్ రెడ్డి, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ శశికుమార్, అధ్యాపకులు రవీంద్రారెడ్డి, ఆదిల్ బాష, విద్యార్థిని విద్యా ర్థులు పాల్గొన్నారు. అలాగే మౌలానా ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాయల్ రషీద్ నేతృత్వంలో విద్వాన్ గానుగపెంట హనుమంత రావును గురుపూజోత్సవ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాయల్ రషీద్, సర్వ శిక్ష అభియాన్ అధికారి కేశవరెడ్డి, ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ నాగేంద్రప్రసాద్, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్‌కు విరాళం

## - జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పి.అలీ ఖాన్



**దువ్వూరు- సూర్యవాస్తవం :** ఇటీవల విజయవాడ మరికొన్ని ప్రాంతాలలో వర దలు వచ్చి తీవ్ర నష్టం వాటిల్లినందున వరద బాధితులకు సహాయం నిమిత్తం ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ సభ్యులందరూ ఒక రోజు వేతనం బేసిక్ పే ముఖ్యమంత్రి సహాయ నిధికి అందిస్తున్నట్లు వైయస్సార్ కడప జిల్లా రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, మండల డిప్యూటీ తహసిల్దార్ పి. అలీ ఖాన్ తెలిపారు.

**దువ్వూరులో...** గురువాం౦ అలీ ఖాన్ మాట్లాడుతూ వరద బాధితులలో చాలామంది తీవ్రంగా నష్టపోయారని, తమ వంతుగా రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ వారు ఒక రోజు వేతనం ముఖ్యమంత్రి సహాయ నిధికి ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. రెవిన్యూ రాష్ట్ర అసోసియేషన్ కమిటీ చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు అలీ ఖాన్ తెలిపారు.

## శ్రీ చైతన్య స్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**పామిడి - సూర్యవాస్తవం:** ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో భాగంగా పామిడిలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ సంతోష్ రెడ్డి మాట్లా డుతూ.... ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన మహోన్నతుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని తెలియజేశారు. ప్రతి విద్యార్థి ఎదుగుదలకు ఉపాధ్యాయులు ప్రత్యక్షంగాను పరోక్షంగాను పాటుపడతారని అలానే జీవన ప్రయాణంలో ఉత్తమ పౌరునిగా ఉత్తమ వ్యక్తిగా ఎదగడానికి దోహదపడే శక్తియుక్తుల్ని నేర్పించే వారే గురువులు అని తెలియజేశారు. డైరెక్టర్ రమణారెడ్డి మాట్లాడుతూ..... నేటి బాలలే రేపటి పౌరులు కనుక ప్రతి విద్యార్థి జీవితం వికసించిన పుష్పం వంటిదని బాల్యంలో సమయం వృధా చేయకుండా లక్ష్య సాధన తోనే శ్రమిస్తూ ప్రగతికి బాటలు వేయాలని తెలిపారు. ఈ కార్య క్రమం లో భాగంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ వారే అనుభవాలను మాటలు, కవితలు విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం ఉపాధ్యాయుల చేత కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గౌతమీపురి గుత్తి నగర ఉత్సవ సమితి



**గుత్తి - సూర్యవాస్తవం :** గుంతకల్లు నియోజవర్గం గుత్తి పట్టణంలో శ్రీ గౌతమీపురి గుత్తి నగర ఉత్సవ సమితి వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకట శివుడు యాదవ్ మాట్లాడుతూ గౌతమీపురి గుత్తి నగర ఉత్సవ సమితి గుత్తి పట్టణం నందు ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని హిందువులంతా ఐక్యతతో అన్ని పండగలను కులమతా లకు అతీతంగా నిర్వహించాలని వినాయక ఉత్సవాలలో ఎటు వంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూసే విధంగా ప్రతి ఒక్కరూ పాటుపడాలని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుమ్మనూరు నారాయణ, ప్రభుత్వ అధికారులు, గౌతమీపురి గుత్తి నగర ఉత్సవ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా నిలబడదాం : ఎస్ఎఫ్ఐ



**హిందూపురంటౌన్ - సూర్యవాస్తవం:** విజయవాడ వరద ఉద్రిక్త లక్షల ఇళ్లను ముంచేసిన లక్షల మంది మంది ప్రజానీకం నిరాశ్రయులయ్యారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో హిందూపురం పట్టణంలో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థుల దగ్గర విజయవాడ వరద బాధితులకు సహాయనిది సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి, ఎస్ఎఫ్ఐ నాయకులు రాజా విశ్వనాథ్, మోమిన్ భాష పాల్గొన్నారు.

## ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

**పెద్దవడుగూరు- సూర్యవాస్తవం :** భారతదేశ రెండవ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణ జయంతిని పురస్కరించుకుని పెద్ద వడుగూరు మండ లంలోని జిల్లా పరిషత్ ప్రాథమి కోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురుపూజోత్సవ కార్యక్రమ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యా యులను గురువును ప్రత్యేకంగా జ్ఞాపకం చేసుకోవడం స్మరించు కుని వారిని తలచు కోవడం, గౌరవించడం, ప్రతి విద్యార్థి సంస్కారాలు విలువలతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల ప్రధానోపాధ్యా యులు సహచర ఉపాధ్యాయులకు పూల మాలలు వేసి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యా యులు, సహచర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వినాయక వేడుకలు ప్రశాంతంగా చేసుకోవాలి

- నిమజ్జనానికి పకడ్బందీ చర్యలు
- డీజేల ఏర్పాటు నిషేధం
- మహిళలు చిన్నారులకు సాంస్కృత పోటీలు నిర్వహించుకోండి
- ఏర్పాట్లపై పోలీసు అధికారులతో శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న సమీక్ష..
- కదిరిలో వినాయక ఏర్పాట్ల రూట్ మ్యాప్ పరిశీలించిన ఎస్పీ



**కదిరి- సూర్యవాస్తవం:** వినాయక చవితి వేడుకలను అందరూ ఐకమత్యంతో ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ వి.రత్న సూచించారు. గురువారం కదిరి డీఎస్పీతో కలిసి ఎస్పీ కదిరిలో వినాయకుని ఏర్పాట్లు, నిమజ్జనం సమయంలో ఊరేగింపుగా వెళ్లే కాలనీలు, నిమజ్జన చేసే ప్రాంతాలను స్వయంగా పరిశీలిం చారు. మసీదుల వద్ద ముస్లిం మత పెద్దలతో పాటు హిందువు లతో కూడా మాట్లాడి వినాయక చవితి పండగను అందరూ ఐకమత్యంతో ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. వినాయక ఏర్పాట్లు ఊరేగింపు నిమజ్జనం సమయంలో తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు పై పోలీస్ అధికారులతో కలసి ఎటువంటి సంఘటనలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు.

**రూట్ మ్యాప్ పరిశీలించిన ఎస్పీ**

వినాయక చవితి అనంతరం ఊరేగింపు నిమజ్జనం జరిగే ప్రాంతాలను ఎస్పీ పరిశీలించారు. ఊరేగింపుగా వెళ్లే ప్రాంతాలు లక్ష్మీనరసింహస్వామి దేవాలయం అక్బర్ రియా మసీదు, అల్లంబాత్ మసీదు రైల్వే స్టేషన్ ,శివాలయం, తో పాటు, కదిరిలో ఏర్పాటు చేసే పెద్ద విగ్రహాల ప్రాంతాలైన సింహం కూడా ఎర్రకోట ప్రాంతాలు, నిమజ్జనం చేసే ప్రాంతమైన రామనారాయణ కుంట ప్రాంతాలను ఎస్పీ పరిశీలించి సమయాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రత పరమైన అంశాలు, ట్రాఫిక్ నిబంధనలపై అధికారు లకు దిశా నిర్దేశం చేశారు. జిల్లా ఎస్పీ వి.రత్న మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వినాయక చవితి వేడుకలు అందరూ బాగా జరుపు కోవాలని, వినాయక విగ్రహాల ఎత్తు పరిమితికి మించి ఏర్పాటు చేయకూడదని, నిమజ్జనం చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు.

పండుగ సందర్భంగా డీజేలు వంటివి వాటివి అనుమతులు లేవని, ఈ వేడుకల రోజుల్లో మహిళలు చిన్నారులు, యువతకు సంస్కృతి కార్యక్రమాలు, క్విజ్, స్పోర్ట్స్ వంటి కార్యక్రమాలు చేపట్టాలని, వాటి వల్ల ఐకమత్యం చాటుకోవడం జరుగుతుంద న్నారు. వినాయకుని ఏర్పాట్లు దగ్గర కరెంటు సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, వినాయక నిరవకులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకొని నిబంధనల ప్రకారం అనుమతి పత్రాలు పొందాలన్నారు. వేడుక సందర్భంగా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇతర మతాల వారికి ఎటువంటి ఇబ్బందులు కలగజేయకుండా చూసు కోవాలన్నారు. వినాయక ఉత్సవాలను శాంతియుతంగా ఎటువంటి అల్లర్లు ఘర్షణలకు తావు లేకుండా నిర్వ హించుకోవడానికి పోలీసు వారికి సహకరించాలన్నారు. ఎక్కడా కూడా అవాంఛ నీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరుగు తుందన్నారు.

గతంలో ఎలా ఉంటే అలా వినాయకుని ఏర్పాట్లు, ఊరేగింపు, నిమజ్జనంలు టైం ప్రకారం నిర్వ హించాల న్నారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి సంఘ టన లకు తావు లేకుండా అందరూ ప్రశాంతంగా జరుపు కోవాలని ఎస్పీ కోరారు. కదిరి డీఎస్పీ శ్రీలత, సీఐలు నారాయణరెడ్డి నాగేంద్ర మోహన్, ఎస్బీ సీఐ బాల సుబ్రమణ్యం రెడ్డి, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వీర బ్రహ్మంగారి జీవ సమాధి మహోత్సవం



**లేపాక్షి -సూర్యవాస్తవం:** లేపాక్షి మండలం కల్లూరు గ్రామంలో గురువారం శ్రీ శ్రీమద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మంగారి జీవ సమాధి మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సహకారంతో చిల మత్తూరు గ్రామానికి చెంది వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధ్య ప్రముఖ భక్తుడు వేణుగోపాల చారి గత40 రోజులుగా శ్రీమద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మంగారి జీవిత చరిత్ర గూర్చి ప్రజలకు అర్థమయ్యే విధంగా ఉపన్యాసం ఇచ్చారు ఎంతో చారిత్రక చరిత్ర గల వీర బ్రహ్మంగారి జీవిత చరిత్ర కాలజ్ఞానంలో అనుసరించిన సారాంశాన్ని బట్టి వేణుగోపాల చారి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహి స్తున్నారు. అందులో భాగంగానే నేడు వీర బ్రహ్మంగారి జీవ సమాధి మహెూత్సవాన్ని పురస్కరించుకొని గ్రామస్తుల సమక్షంలో అశ్వర్థ పూజ, గోపూజ, గోవిందమ్మ లకు వడి బియ్యం కట్టే కార్యక్రమం నిర్వహించారు రాత్రి వేళలో ఆశేష జన సందోహం నడుమ వీర బ్రహ్మంగారి జీవ సమాధి ఘట్టం కన్నులకు కట్టే విధంగా ఏర్పాటు చేశారు. పలువురు ఎంతో భక్తి శ్రద్ధలతో బ్రహ్మంగారి జీవ సమాధిపై దీపాలు వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు. భక్తాదాలకు తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## కారు ఢీకొని ఇద్దరికి తీవ్రగాయాలు



**మదనపల్లె క్రైమ్ - సూర్యవాస్తవం:** కారు ఢీకొని ఇద్దరు తీవ్రంగా గాయ పడి నట్లు మదనపల్లె తాలూకా ఎస్సై పీవీ రమణ తెలిపారు. మదనపల్లె- సీటీఎం రోడ్డు, ఆరోగ్యవరం మెడికల్ కళాశాల వద్ద గురువారం మధ్యాహ్నం బైకును కారు ఢీకొట్టడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. రోడ్డుపై రక్తపు మడుగులో పడి ఉన్న క్షత గాత్రులను స్థానికులు గుర్తించి వెంటనే వారిని వైద్య చికిత్సల నిమిత్తం 108లో స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి గాయపడ్డ బాధితులకు మెరుగైన వైద్యం అందిం చారు. గాయపడ్డవారిలో కలకడ గజ్జకుంటపల్లెకు చెందిన అసిఫ్(22) పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం డాక్టర్లు తిరుపతికి రిఫర్ చేశారు. అదే ఊరికి చెందిన మరో యువకుడు షంషేర్ (20) ని ఆస్పత్రి లోనే అడ్మిట్ చేయించి వైద్యం అందిస్తున్నారు. ఘటన సమాచారం అందుకున్న మదనపల్లి తాలూకా పోలీసులు ప్రమాద స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ పరారయ్యాడు.



## అట్టహాసంగా మిల్క్ డైరీ పారంభించిన ఎంపీ పార్థసారథి

**హిందూపురంటౌన్ - సూర్యవాస్తవం:** హిందూపురం పట్టణంలోని చిన్న మార్కెట్ సమీపంలో శ్రీనివాస మిల్క్ డైరీ సెంటర్‌ను ఎంపీ బికే పార్థసారథి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మిల్క్ డైరీ నిర్వాహకులు రమేష్ సంజీవ రామాంజి, కొండయ్యలు ఎంపీ బికే పార్థసారథికి పుష్పగుచ్చాలు అందించి సాధారణంగా స్వాగతం పలుకుతూ ఆయనకు ఘనంగా సన్మా నించారు. వినియోగదారుల సమక్షంలో కౌన్సిలర్లు. డిఈ రమేష్ కౌన్సిలర్ అయుబ్ లతో కలిసి శ్రీనివాస మిల్క్ డైరీ సెంటర్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు మంచి నాణ్యత తో పాటు ఎంతో రుచికరంగా ఉండే శ్రీనివాస మిల్క్ ఈ ప్రాంతంలో ప్రజలకు అందు బాటులో ఉండడం హర్షించదగ్గ విషయమని ఎంపీ బీకే పార్థసారథి పేర్కొన్నారు. వినియోగదారులకు అన్ని వేళలా అందు బాటులో ఉంటూ సరసమైన ధరలతో శ్రీనివాస మిల్క్ విక్రయించి అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో పాలశివప్ప, బి.రమేష్, మాధవ జి.శివయ్య, కేఎన్ రామంజి, గోపాల్ రెడ్డి, మోద శివ రవి తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రాంతాల్లో అనంతపురం జిల్లా ఎస్పీ సేవలు



**అనంతపురం క్రైం - సూర్యవాస్తవం:** విజయవాడ నగరం వరదలు రావడంతో పలుకాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకు న్నాయి. వరద నీరు ఇళ్లల్లోకి చేరడంతో ప్రజలు బిక్కుబిక్కు మంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఆపన్న హస్తంకోసం వరద బాధితులు ఎదురు చూస్తున్నా తరుణంలో అనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీష్ తన సిబ్బందితో వరద బాధితులను కాపాడ డానికి నీటికి ఎదురీదుతున్నారు. వారు ప్రాణా లకు తెగించి సహాయం అందిస్తున్నారు. నడుంలోతు నీళ్లలోకి దిగి అయన నీటమునిగిన కాలనీవాసులను అనేకమంది వృద్ధులను, మహి ళలను తరలించడంలో సాయపడ్డారు. తమ కుటుంబాలను సైతం పక్కన పెట్టి పోలీసులు 24 గంటలూ ఫీల్డ్ లోనే ఉండి వరద బాధితులను ఆదుకుంటున్నారు. ముంపు ప్రాంతాలైన అజిత్ సింగ్ నగర్, పాయకాపురం, భగత్సింగ్ నగర్, బాంబే కాలనీ, రాజీవ్కాలనీ, కేఎల్ రావు వీధి, హుడాకాలనీ, తోటవారి వీధి, భరతమాత కాలనీల్లో పర్యటించి అక్కడ ముంపులో చిక్కు కున్న వారిని సురక్షిత ప్రాంతానికి తరలించారు. ఇళ్ల నుంచి బయటకు రాలేని వారికి భోజన ప్యాకెట్లు, వాటర్ బాటిళ్లు అందజేశారు.

# ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం



రైల్వే కోడూరు- సూర్యవాస్తవం: రైల్వే కోడూరు పట్టణంలో గురువారం స్థానిక శాఖ గ్రంధాలయంలో గ్రంధాలయ అధికారి మందల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం గ్రంధాలయంలో ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి రాధా కృష్ణన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ తల్లి దండ్రులు తర్వాత, మన జీవితంలో గురువుకు ఉన్నత స్థానం ఇస్తాం అని అన్నారు. సెప్టంబర్ 5వ తేదీన సర్వే పల్లి రాధాకృష్ణన్ జన్మదినం కూడా జరుపు కుంటాము. మనల్ని జ్ఞాన వంతులుగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దడంలో కృషి వెలకట్టలేనిది.అటువంటి గొప్ప వ్యక్తులను స్మరించు కొంటూ, సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టిన దినం సందర్భంగా సెప్టెంబర్ 5న భారత దేశంలో ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నాం.అందులో భాగం గానే ఉపాధ్యాయ వృత్తిలో ఉండే రిటైర్డ్ అయిన హైస్కూల్ హెడ్మాస్టర్ విజయ ఆచారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి చిట్వేలి రోడ్డులో ఉన్న గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థినిలు పిఈటి మాస్టర్ జయలక్ష్మి, సామాజిక కార్యకర్త మందపాటి శంకరయ్య, దిలీప్ కుమార్, కే రవికుమార్ టి కృష్ణ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురికి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు

**- కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న వీరారెడ్డి, అనసూయ, గాయత్రి**

**- పలువురు ఉపాధ్యాయులు అభినందనలు**




దువ్వూరు- సూర్యవాస్తవం: జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా వీరారెడ్డి, అనసూయ, గాయత్రీ ముగ్గురు ఎంపిక కావడంతో గురువారం జిల్లా కలెక్టర్ శివ శంకర్, ఎమ్మెల్సీలు రామచంద్రారెడ్డి, రాంగోపాల్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి అనురాధ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్న సి.వీరారెడ్డి, అనసూయ,ఆర్ ఆర్ గాయత్రిలు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు అందుకున్న వారు మాట్లాడుతూ కలెక్టర్, ఎమ్మెల్సీ, విద్యాశాఖ అధికారుల చేతుల మీదుగా అవార్డు ,ప్రశంసా పత్రం అందుకోవడం చాలా సంతోషంగా ఉందని వారు తెలిపారు. మండలంలో ముగ్గురు ఉపాధ్యాయులకు జాతీ య ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు రావడం పట్ల ఎంఈఓలు రవిశంకర్, భాస్కర్, ఇతర ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు

## ఎస్సార్ఐటీలో ఘనంగా టీచర్స్ డే



ప్రొద్దుటూరు-సూర్యవాస్తవం: మండలంలోని సాయి రాజేశ్వరీ ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంధర్భంగా ప్రిన్సిపాల్, కరస్పాడెంట్ వీర కళ్యాణ్ రెడ్డి రాధాకృష్ణ చిత్రపటానికి పులమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ టీచర్ వృత్తిలో వున్న ప్రతి ఒక్కరూ విద్యార్థులకు విలువైన విద్యను అందించి విద్యార్థులచే బెస్ట్ టీచర్‌గా గుర్తించబడాలన్నారు. ఎస్ఎస్సార్ఎస్సీ వర్కింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామా నుజమ్మ మాట్లాడుతు మనం భోదించే పాఠాలు కేవలం పరీక్షలో ఉత్తీర్ణత సాధించడానికి మాత్రమే కాకుండా భవిష్యత్తులో మంచి స్థానంలోకి ఎదగడానికి కూడా ఉపయోగపడాలన్నారు. అనతరం కరస్పాండెంట్ వీరకళ్యాణ్ రెడ్డి మాట్లడుతూ గురువు నిస్వార్థంగా ప్రతి ఒక్కరికీ విద్య అందించాలన్నారు. ఈ సంధర్భంగా ఉత్తను ఉపాధ్యాయులు గా ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వ రరెడ్డి, ఎంబిఏ హెచ్ఓడి షబానాబీని గుర్తించి నగదు పురస్కారం అందచేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, హెచ్ఓడిలు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# సర్వేపల్లి జీవితం, అందరికీ స్ఫూర్తిదాయకం



సిద్దవటం- సూర్యవాస్తవం: డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జీవితం మనకు ఏ పనిలోనైనా నిబద్ధత కలిగి ఉండాలని పాఠం చెబుతుంది. ఆయన జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని ప్రధానోపాధ్యాయులు నాగముని రెడ్డి తెలిపారు. గురువారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా 11వ పటాలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెచ్ ఎం నాగముని రెడ్డి అధ్యక్షతన జరిగిన ఒక కార్యక్రమంలో పలువు ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణ గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేసి ఆయన సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. హిందీ ఉపాధ్యాయులు సమీర్ బాష మాట్లాడుతూ "భారతరత్న" సర్వేపల్లి రాధాకృష్ణ అడుగుజాడల్లో ప్రతి ఉపాధ్యాయుడు నడవాలని పిలుపునిచ్చారు. ఇంగ్లీషు ఉపాధ్యాయులు రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ అజ్ఞానం నుండి విజ్ఞానం వైపుకు నడిపించే వాడే గురువు అని తెలియజేశారు. ఈ సందర్భంగా గురువుకు, విద్యార్థులకు మధ్య ఉన్న సంబంధాలను గురించి వ్యాయామ ఉపాధ్యాయులు సిరాజుల్ల చక్కగా వివరించారు. ఒకతరం నుంచి మరొక తరానికి విజ్ఞానాన్ని అందించే జాతి నిర్మాతలు గురువులని తెలుగు ఉపాధ్యాయులు నరసింహులు తెలిపారు. గణిత ఉపాధ్యాయులు రమ ణయ్య, సర్వేపల్లి రాధాకృష్ణ, ఉపాధ్యాయుల గొప్ప తనాన్ని గురించి కవిత రూపంలో వర్ణించారు. అనంతరం ఉపాధ్యాయులందరూ కలిసి సీనియర్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు సుబ్బ రాయుడుని, హెచ్.ఎం. నాగముని రెడ్డిని దుశ్శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నాగమణి రెడ్డి ఉపాధ్యా యులు సమీర్ బాష, రామ్ సుబ్బా రెడ్డి, సుబ్బరాయుడు, సిరాజుల్ల, పోతులూరయ్య, నరసింహులు, రమణయ్య, విజయశ్రీ, రాజమ్మ, పరమేశ్వరి, మాధవి లత, సుజాత, చంద్ర, మౌలాలి, హేమంత్, రాజేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సార్ఐటీలో ఐ.ఎస్.టి.ఈ స్టూడెంట్ చాప్టర్ ప్రారంభం




ప్రొద్దుటూరు-సూర్యవాస్తవం: మండల పరిధిలోని సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఐఎస్టిఈ స్టూడెంట్ చాప్టర్‌ను ఏపి స్టేట్ ఐఎస్టిఈ సెక్రటరీ ప్రొఫెసర్ ఈశ్వర రెడ్డి ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఈశ్వరరెడ్డి మాట్లాడుతూ ఎస్సార్ఐటీ కళాశాలలో 202 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకున్నారని తెలిపారు. ఈ వేదిక ద్వారా విద్యార్థులు సొసైటీలో ప్రతి ఒక్క మెంబర్ తో ఇంటరాక్ట్ అయ్యి అడ్వాన్స్ ఇంజనీరింగ్ టెక్నాలజీ, ఇన్నోవేషన్, ఆర్ అండ్ డి డెవలప్మెంట్, పేపర్ ప్రజెంటేషన్ ఇవ్వడంతో పాట నాలెడ్జ్ కూడ ఆధునీకరించుకోవడం వలన ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీరకళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి, కో ఆర్డినేటర్ చిన్న సురేష్ బాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## అధ్యాపకులు సర్వేపల్లి రాధాకృష్ణ అడుగుజాడల్లో నడవాలి

ప్రొద్దుటూరు-సూర్యవాస్తవం: ప్రతి ఒక్క అధ్యాపకుడు సర్వేపల్లి రాధాకృష్ణ అడుగుజాడల్లో నడవాలని రాణి తిరుమలేవి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ టీ చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. గురువారం స్థానిక మైదుకూరు రోడ్డు లోని కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించు కొని కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన, కళాశాల కరస్పాండెంట్ ఎల్ తరుణింద్ర శేఖర్, సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపల్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క అధ్యాపకుడు సర్వేపల్లి రాధాకృష్ణ అడుగుజాడల్లో నడవాలని ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపకులందరినీ ఘనంగా సన్మానించి వారి ఆశీస్సులు పొందారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ టి చంద్రశేఖర్ రెడ్డి కరెస్పాండెంట్ ఎల్ తరుణ్ ఇంద్ర శేఖర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఇంచార్జి ప్రిన్సిపల్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపకులు అధ్యాపకేత్ర బృందం పాల్గొన్నారు.






## వైసీపీ అజెండానే మా అజెండా

**- నాకు సొంత అజెండా లేదు - అధికారం కోల్పోయినా మీ వెంటే..**

**- తప్పక న్యాయం చేస్తా: జగన్ - వైయస్ జగన్‌తో రెడ్యం**

మైదుకూరు - సూర్యవాస్తవం: వైఎస్ కుటుంబాన్ని నమ్మి ఎలాంటి షరతులు లేకుండా వైసీపీలో చేరి పార్టీ కోసం పని చేస్తున్న మీకు తప్పక న్యాయం చేస్తానని వైసిపి నేత, ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డికి, వైకాపా అధినేత, మాజీ ముఖ్య మంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి భరోసా కల్పించారు. కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, వైసీపీ వైఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, వైసీపీ నేత, కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డితో కలిసి గురువారం తాడేపల్లి లోని వైయస్ జగన్ క్యాంపు కార్యాలయంలో వైయస్ జగన్‌ను రెడ్యం కలిసి పలు విషయాలపై చర్చించారు. నాకు సొంత అజెండా లేదని, పార్టీ అజెండానే నా అజెండా అని, వైసీపీ అధికారం కోల్పోయినా మీ వెంటేనని జగన్ తో రెడ్యం అన్నారు. జగన్ ఆప్యాయంగాపలకరించి పలు విషయాలపై చర్చించడమే కాక, తగున్యాయం చేస్తానని భరోసా కల్పిం చడం పట్ల రెడ్యం హర్షం వ్యక్తం చేస్తూ.. వై. ఎస్. జగన్ కు కృతజ్ఞతలు తెలిపారు. వైసిపీ కోసం, వైసీపీ క్యాడర్ కోసం వైయస్ జగన్ కృషి, తపన ఆయన చిత్తశుద్ధికి నిదర్శనమని ఇలాంటి పని రాక్షసుడిని ఎక్కడా చూడలేదని రెడ్యం స్పష్టం చేశారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**- ఐసిడిఎస్ ఎసిడిపిఓ ఎన్. శోభారాణి**



సిద్దవటం - సూర్యవాస్తవం: పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా గర్భవతులు బాలింతలు చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ ఎసిడిపిఓ ఎన్.శోభారాణి అన్నారు. పౌష్టికాహార మాసోత్స వాల్లో భాగంగా గురువారం మండలంలోని మాధవరం-1 పంచాయతీ పార్వతీపురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు బాలింతలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గర్భవతులు, బాలింతలు పోషకాహారం తీసుకోవడం వలన కలిగే లాభాలను వివరించారు. ఈ సందర్భంగా ఏసిడిపిఓ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన శిశువు జననం తల్లి తీసుకునే పౌష్టికాహారంతోనే సాధ్యమన్నారు. గర్భిణీలు తీసుకునే పౌష్టికాహారంతో కాన్పుల మరణాలు అరికట్టవచ్చున్నారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిత్యావసర సరుకులతో చేసిన ఆకృతులు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆర్. శ్రీవిద్య, ప్రదం డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ యు. స్వరూపారాణి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్త్రీనిధి బకాయిలు వెంటనే చెల్లించాలి




వీరబల్లి -సూర్యవాస్తవం: శ్రీనిధి బకాయిలు వెంటనే చెల్లించాలని ఏజియం, ఏరియా కోఆర్డినేటర్ ఉదయ్, శ్రీనివాసులురెడ్డి కోరారు. గురువారం స్థానిక వెలుగు కార్యాల యంలో జరిగిన గ్రామ సమాఖ్యల సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని ఒంగిమల్ల పెద్ద హరిజనవాడ, ఈడీగపల్లి, గడికోట, గుర్రాప్పగారి పల్లి గ్రామాలలో మొండి బకాయిలు ఉన్నాయని వసూళ్లు కాకపోవడంవల్ల మండలానికి రావలసిన 4 కోట్లు నిలిచిపోయాయని ఈనెల ఆఖరుకు 100 శాతం చెల్లించేలా బాధ్యత తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏపియం ఖాదర్ వలి, మేనేజర్ హరీష్, సీసీలు నాగేంద్ర, కుల్లాయప్ప, కృష్ణయ్య, శుభద్రమ్మ, వెంకటలక్ష్మి, రాజు, మరియమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

## దొంగతనాలకు పాల్పడిన
# నలుగురు ముద్దాయిల అరెస్టు

**బంగారుపాలెం- సూర్యవాస్తవం:** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం బెంగళూరు చెన్నై ఎక్స్ప్రెస్ హైవే రోడ్డు పనుల వద్ద దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు ముద్దాయిలను గురువారం బంగారు పాల్యం పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. దొంగతనాలకు ఉపయోగించిన 13 లక్షల విలువగల వాహనాలను సీజ్ చేయడం జరిగినట్లు పోలీసులు తెలిపారు. దిలీప్ కన్స్ట్రక్షన్ అసిస్టెంట్ మేనేజర్ బి.దిలీప్ బెంగళూరు చెన్నై రోడ్డు నిర్మాణానికి ఉపయోగించు మూడు లక్షల విలువగల సెంట్రింగ్ ఇనుప సీట్లను దొంగతనం చేశారని ఆగస్టు 31 వ తారీఖున బంగారుపాలెం అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐ శ్రీనివాసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు, ప్రభాకర్గారీ ఆధ్వర్యంలో శ్రీనివాసులు పోలీస్ సిబ్బందితో కలసి ఎన్హెచ్ 69 రోడ్డుపై పాలేరు ఫ్లైఓవర్ వద్ద వాహనములను తనిఖీ చేస్తున్న సమయంలో ఈ కేసులో ముద్దాయిలైన నలుగురిని అరెస్టు చేయడం జరిగినట్లు వారు తెలిపారు.



ఈ నలుగురిపై గతంలో కూడా పలమనేరు చిత్తూరు సబ్ డివిజన్లలో కేసులు ఉన్నట్లు తెలిపారు. దొంగతనం చేసిన నలుగురి వద్ద సెంట్రింగ్ ఇనుప సీట్లు నేరం చేయడానికి ఉపయోగించిన వాహనాలను రికవరీ చేసి వారిని అరెస్టు చేయడం జరిగినట్లు తెలిపారు. ముద్దాయిలలో ఎస్.నేతాజీ వయసు 23 సంవత్సరాలు జంగాల అగ్రహారం, బైరెడ్డిపల్లి మండలం వి.కుమార్ వయసు 21 సంవత్స రాలు కమ్మపల్లి గ్రామం చిత్తూరు రూరల్ మండలం ఎం.ప్రకాష్ వైస్ 24 సంవత్సరాలు కమ్మపల్లి గ్రామం చిత్తూరు రూరల్ మండలం. కే వేణుగోపాల్ వైస్ 19 సంవత్సరాలు కమ్మ పల్లె హరిజనవాడ చిత్తూరు రూరల్ మండలం. వీరి వద్ద టాటా ఇన్స్ట్రా వి30 గూడ్స్ క్యారియర్ వాహనం విలువ 9 లక్షలు. యమహా ఆర్ 15 మోటార్ సైకిల్ విలువ రెండు లక్షలు. రాయల్ ఎన్ఫీల్డ్ హంటర్ మోటార్ సైకిల్ విలువ రెండు లక్షలు. వీటన్నింటినీ స్వాధీన పరచుకునిపై తెలిపిన నలుగురు ముద్దా యిలను రిమాండుకు తరలించినట్లు సీఐ శ్రీనివాసులు తెలిపారు. పై తెలిపిన కేసులో ముద్దాయిలను త్వరి తగతిన అరెస్టు చేసిన బంగారుపాళ్యం పోలీసులను జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు అభినందించారు.

## సమన్వయంతో గణేష్ నిమజ్జనాన్ని విజయవంతం చేయాలి

**సిద్ధవటం- సూర్యవాస్తవం:** అన్ని శాఖల అధికారులు సమన్వయంతో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఒంటిమిట్ట సీఐ కృష్ణంరాజు నాయక్ పిలుపునిచ్చారు. సిద్ధవటం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో గురువారం గణేష్ ఉత్సవాలపై మండల అభివృద్ధి అధికారి జవహర్ బాబు, తహసీల్దార్ మురాషా వలి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణంరాజు నాయక్ మాట్లాడుతూ గత ఏడాది నిమజ్జనానికి 500 గణేష్ విగ్రహాలు వచ్చాయని ఈ ఏడాది నిమజ్జన కార్యక్రమంలో గణేష్ విగ్రహాల సంఖ్య పెరిగే అవకాశం ఉందని గణేష్ విగ్రహాలు పెట్టిన చోట కమిటీ సభ్యులు బాధ్యతగా వ్యవహరించి గ్రామంలో ఎటువంటి సమస్య లేకుండా చూడాలని మైకు పరిమిషన్ ఉన్నవారు ఉదయం 4 నుండి, రాత్రి 8 గంటల వరకు మాత్రమే ఉపయోగించు కోవాలన్నారు. ఇతరులకు ఇబ్బంది పెట్టకుండా ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరపాలని గణేష్ నిమజ్జనం రోజు వచ్చే వాహనదారుడు కచ్చితంగా వాహన పత్రాలు మరియు వెహికల్ నెంబరు కరెక్ట్ గా ఉండాలన్నారు. పరిమితి మించి భక్తులను తీసుకురాకూడదని మండల పరిధిలో ఉన్న విగ్రహాలు ప్రతి ఒక్కరూ నిమజ్జనానికి సిద్దవటం పెన్నానది రావాలని ముఖ్యంగా వెంకటాయపల్లె, లింగంపల్లి, కడపాయపల్లె పలు పల్లె ప్రాంతాల్లో ఉన్న విగ్రహాలు ప్రతి ఒక్కరికి ఇక్కడికి రావాలని ఎక్కడపడితే అక్కడ నిమజ్జనం చేయకూడదని అటువంటి వారిపై నిమజ్జనం అయిపోయాక కేసులు నమోదు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఒంటిమిట్ట మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామపంచాయతీల నుంచి గణేష్ విగ్రహాలు సిద్దవటం పెన్నానది వద్దకు రావాలని బద్వేలు,



అట్లూరు నుండి వచ్చే గణేష్ విగ్రహాలు సూచించబడిన పాయిం ట్లో నిమజ్జనం జరపాలని మాధవరం, ఒంటిమిట్ట, నందలూరు, కడప నుండి వచ్చే గణేష్ విగ్రహాలు ఏర్పాటుచేసిన ప్రదేశాల్లో నిమజ్జనం చేయాలని పిల్లలను ఎవరు కూడా తీసుకురాకూడదని గతంలో జరిగిన కొన్ని సంఘటన దృష్టిలో పెట్టుకొని జాగ్రత్త వహించాలన్నారు. అన్ని శాఖల ఉద్యోగస్తులు ప్రతి ఒక్కరూ ఒక టీం గా ఏర్పడి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. తహశీల్దార్ మురాషా వలి మాట్లాడుతూ నిత్యపూజ కోనలో జరిగిన ఉత్సవాలు అందరూ సమిష్టి కృషితో పనిచేసి విజయవంతం చేశారని అలాగే అందరూ కలిసి మెలిసి పనిచేసి భక్తులకు అన్ని విధాలుగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చిరంజీవి, విద్యుత్ శాఖ ఏఈ జయచంద్ర, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మానస, వైద్య సిబ్బంది, వీఆర్వోలు, పంచాయతీ సెక్రటరీలు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ఐ రాంప్రసాద్

**అనంతపురం క్రైం- సూర్యవాస్తవం:** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ని నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై రాంప్రసాద్ గురువారం నాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిశారు. శాంతి భద్రతల విష యంలో రాజీ లేకుండా పని చేయాలని ఎస్సై రాంప్రసాద్కి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.



## పెద్దపల్లి మాజీ సర్పంచ్ మృతి

**సిద్దవటం- సూర్యవాస్తవం:** సిద్దవటం మండలంలోని పెద్దపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ నాగం వెంకట సుబ్బమ్మ అనారోగ్యంతో గురువారం సాయంత్రం మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలు సిద్దవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామానికి చెందిన మాజీ మండల పరిషత్ అధ్యక్షులు దివంగత నాగం లక్ష్మిరెడ్డి సతీమణి. ఆమె పెద్దపల్లి గ్రామపంచాయతీకి సర్పంచిగా గ్రామ ప్రజలకు ఎన్నో సేవలు అందించి ప్రజల మన్ననలు పొందారు.



## పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

**- ఇతర మతాల వారికి ఎటువంటి ఇబ్బందులకు గురి చేయకుండా కమిటీ సభ్యులు బాధ్యత వహించాలి**
**- ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా గణేష్ ఉత్సవాలు నిర్వహించుకోండి - జిల్లా ఎస్పీ పి.జగదీష్**

**అనంతపురం క్రైం - సూర్యవాస్తవం:** వినాయక చవితి పర్వదిన ఉత్సవాలు ఎవరికీ అసౌకర్యం ఇబ్బందులు (కల్గించకుండా అహ్లాదకర వాతావరణంలో జరుపుకోవలని పిలుపునిచ్చారు. గణేష్ మంటపాలు, పందిళ్ళ ఏర్పాటుకు సింగిల్ విండో క్లియరెన్స్ విధానం సేవలు వినియోగించుకోవలని కోరారు. అనుమతులకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి... ప్రజల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసిందని పోలీస్, అగ్నిమాపక, పురపాలక, విద్యుత్ శాఖల నుండి ఏకకాలంలో అనుమతి ఇవ్వడమే సింగిల్ విండో విధానం యొక్క ముఖ్య ఉద్దేశమని కార్యనిర్వాహకులు 79950 95800 మొబైల్ నంబర్ కు వాట్సాప్ ద్వారా హాయి 'అని సందేశం పంపిస్తే, విధి విధానాలు రిప్లై వస్తాయన్నారు. https://ganeshutsav.net అనే వెబ్సైట్లో కార్యనిర్వాహకుల వివరాలు నింపి సబ్మిట్ చేయాలన్నారు.ఈ నిరభ్యంతర పత్రాన్ని ప్రింట్ తీసి గణేష్ మంటపంలో ఉంచవలెను. పోలీసువారు సందర్శన సమయములో క్యూ ఆర్ కోడ్ ని స్కాన్ చేసి తనిఖీ చేస్తారనీ ఆఫీసుల చుట్టూ తిరగకుండా, సింగిల్ విండో విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఉత్సవాల నిర్వహణలో



ప్రతీ ఒక్కరూ మత సామరస్యాన్ని పాటించాలి. ఇతర మతాల వారికి ఎటువంటి ఇబ్బందులు గురి చేయకుండా కమిటీ సభ్యులు బాధ్యత వహించాలనీ తెలిపారు.ఉత్సవాలు నిర్వహించే ప్రాంతంలో ఉత్సవ కమిటీ సభ్యులు 24/7 లో అందుబాటులో ఉండాలనీ అవసరమున్న మండపాల వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.సాంస్కృతిక కార్యక్రమాల పేరిట అశ్లీల నృత్యాలు, రికార్డింగు డాన్సులు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవనీ హెచ్చరించారు.

## నీట మునిగి విద్యార్థిని మృతి

**మదనపల్లె క్రైమ్- సూర్యవాస్తవం :** మదనపల్లెలో విషాద ఘటన వెలుగు చూసింది. స్థానిక తాలూకా ఎస్ఐ పీవీ రమణ వివరాల మేరకు.. ములకల దిన్నె క్రాస్, గంగమ్మ గుడి వద్ద కాపురం ఉంటున్న సోమశేఖర్, సునీత దంపతులకు కుమార్తె నవ్యశ్రీ(9) ఉంది. మూడో తరగతి చదువుతోంది. నవ్యశ్రీకి మతిస్థిమితం సరిగా లేని దివ్యాంగు రాలు. ఈ క్రమంలో గురువారం ఉదయం తన ఇంటి ఆవరణలో ఉన్న పెరట్లో స్కూలుకు వెళ్లేందుకు రెడీ అవుతుండగా ప్రమాదవశాత్తు నవ్య శ్రీ ఉదయం నీటిసంపులో పడింది. వెంటనే గమనించిన కుటుంబీకులు బాలికను వెలికి తీసి చికిత్స కోసం వెంటనే మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి చనిపోయినట్లు నిర్ధారించారు. తన బిడ్డ ఇక లేదని తెలిసి ఆ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు.



## పాల ఏకిరి విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా ముద్దు బంగారు కుమార్ రాజ

**బంగారుపాళ్యం- సూర్యవాస్తవం :** చిత్తూరు జిల్లా,బంగారుపాళ్యం మండల కేంద్రానికి చెందిన చిత్తూరు జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ ఎం.బి.కుమార్ రాజాను వైసీపీ రాష్ట్ర పాలఏకిరి విభాగం అధ్యక్షులుగా నియమిస్తూ వైసిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా పలువురు కుమార్ రాజాను అభినందించారు. గతంలో రాష్ట్ర పాలయకరి కార్పొరేషన్ అధ్యక్షులుగా పనిచేసిన అనుభవం ఉన్న ఆయన రాష్ట్రంలోని పాల ఏకరి కులస్తుల కోసం మరింత అభివృద్ధి చెందే విధంగా, ఎప్పటికీ తోడ్పాటుగా ఉంటానని ఆయన తెలిపారు.



## శాంతి భద్రతలే మాకు ముఖ్యం

**- లంబోదరుడు నిమజ్జనం జరిగే వరకు జాగ్రత్తలు పాటించాలి : సబ్ ఇన్స్పెక్టర్ రఘురాం**

**రైల్వేకోడూరు - సూర్యవాస్తవం:** రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఐదు మండలాలలో వినాయకుడు నిమ జ్జనం జరిగే వరకు మండలాలకు చెందిన ప్రతి ఒక్కరు జాగ్రత్తలు వహించాలని, పోలీసుల సూచనలు తప్పక పాటించా లని, రైల్వే కోడూరు, ఓబులవారి పల్లె, పెనగలూరు, పుల్లం పేట అన్ని ప్రాంతాలలో పోలీసు యంత్రాంగం పూర్తిస్థాయిలో బాధ్యతగా వ్యవహరిస్తుందని తెలిపారు. అదే విధంగా ముఖ్యంగా చిట్వేలి మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గణేష్ నిమజ్జనం జరిగే వరకు ప్రతి ఒక్కరు కూడా పోలీసులకు సహకరించాలని సబ్ఇన్స్పెక్టర్ రఘురాం కోరారు. గురువారం చిట్వేలిలో మీడియాతో ఆయన మాట్లాడుతూ ఎవరైనా పోలీసు వారి ఆదే శాలను పాటించకపోతే కఠినంగా చర్యలు ఉంటాయని కూడా, వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, శాంతిభద్రతలే మాకు ముఖ్యమని అన్నారు. గణేష్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలంటే లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని, ప్రతి ఒక్కరు గమనించాలని అన్నారు.



## జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులకు ఉత్తమ టీచర్ అవార్డులు



**మదనపల్లె క్రైమ్ - సూర్యవాస్తవం:** మదనపల్లె జెడ్పి హై స్కూల్ ఉపాధ్యాయులు జిల్లాస్థాయి ఉత్తమ టీచర్ అవార్డులను దక్కించుకున్నారు. వివరాల్లోకి వెళితే.. మదనపల్లె జడ్పీ హైస్కూల్ టీచర్లుగానూ, పిడి మరియు హెచ్ఎంలుగా పనిచేస్తున్న ఒకే స్కూలులో విద్యార్థులకు పాఠాలు బోధించే ఐదుగురు ఉపాధ్యాయులు జిల్లా స్థాయి ఉత్తమ టీచర్ అవార్డులను అందుకున్నారు. గురువారం గురుపూజోత్సవం సందర్భంగా ఈ అవార్డులను అన్నమయ్య జిల్లా, విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా ఈ ఉత్తమ అవార్డులను గురువులకు ప్రధానం చేశారు. ఉత్తమ అవార్డులు అందుకున్న వారిలో మదనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ ఎం సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు పనేంద్ర, భారతి, పిడి దేవకమ్మ డి ఆన్సర్ భాష లు ఉన్నారు. అవార్డు గ్రహీతలను సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించి అభినందించారు.

# విడుదల వాయిదా

హైదరాబాద్-
సూర్య వాస్తవం

దిల్‌రాజు ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందు తున్న సినిమా 'జనక అయితే గనక'. శిరీష్ సమర్పణలో హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డి నిర్మిం చారు. సుహాస్ హీరోగా నటించారు. సందీప్ రెడ్డి బండ్ల డైరక్ట్ చేశారు. సంగీర్తన హీరోయిన్‌గా నటించారు. ఈనెల 7న ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కావాల్సింది. అయితే వర్షాలు, వరదల కారణంగా సినిమా విడుదలను వాయిదా వేశారు. ఈ సందర్భంగా దిల్‌రాజు మాట్లాడుతూ, 'ఈనెల 7న ఈ సినిమాతో మీ అందరి ముందుకొద్దామని అనుకున్నాం. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలు, వాటి వల్ల ఏర్పడ్డ వరదలు, ప్రస్తుత పరిస్థితుల కారణంగా విడుదలను వాయిదా వేస్తున్నాం. నవ్వుల వినోదం పండించే రోజును త్వరలోనే ప్రకటిస్తాం' అని తెలిపారు.



# దావూదీ.. సందడి మొదలైంది



దావూదీ.. సందడి మొదలైంది ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'దేవర'. బాలీవుడ్ నాయిక జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ చిత్రం నుంచి 'దావూదీ..' అనే వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. మ్యూజిక్ ట్రాక్, పాటను తెరకెక్కించిన తీరు చూస్తుంటే పాన్ ఇండియా ఎక్స్‌పీరియన్స్ కలుగుతోంది. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. ఇప్పటికే విడుదలైన ఫియర్ సాంగ్, చుట్టమల్లె.. పాటల మాదిరిగానే ఈ పాట కూడా ఇన్‌స్టంట్ హిట్ అవ్వడం విశేషం. ఈ అమేజింగ్ సినిమాటిక్ ఎక్స్ హై యాక్షన్ థ్రిల్లర్‌ను రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారు. మొదటి భాగం 'దేవర: పార్ట్ 1'ను తెలుగు, తమిళ, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో ఈనెల 27న విడుదల చేస్తున్నారు. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె ఈ సినిమాను నిర్మిస్తున్నారు.



# హిట్-3లో హీరో నాని



నాని హీరోగా శైలేష్ కొలను దర్శకత్వంలో 'హిట్ 3' రానుంది. 'హిట్' సిరీస్‌లో వచ్చిన పార్టు1, పార్టు 2లను శైలేష్ కొలను దర్శకత్వం వహించారు. హిట్ పేరుతో వచ్చిన మూవీలో విశ్వక్‌సేన్ హీరోగా నటించారు. హిట్-2లో లీడ్‌రోల్‌లో అడివి శేషు కనిపించారు. హిట్-3లో హీరో నాని నటిస్తున్నారు. తాజాగా దీనికి సంబంధించిన గ్లింప్స్‌ను మేకర్లు విడుదల చేశారు. ఈ చిత్రంలో అర్జున్ సర్కార్ పాత్రలో నాని కనిపించనున్నారు. ఈ మూవీ వచ్చే ఏడాది వేసవిలో మే 1న విడుదల చేయనున్నట్లుగా వెల్లడించారు. మిక్కీ జే మేయర్ సంగీతాన్ని అందించనున్నారు. ఈ మూవీని వాల్‌పోస్టర్ సినిమా, యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై నిర్మిస్తున్నారు.



# తొలిరోజు బౌలర్లదే హవా..!

- ఆశించని స్థాయిలో సత్తా చాటని స్టార్ ఆటగాళ్లు
- రెండంకెల స్కోర్ దాటని శ్రేయస్, పడిక్కల్, రుతురాజ్,
- ఇండియా డీ 164 ఆలౌట్
- అక్షర్ పటేల్ మెరుపు ఇన్నింగ్స్
- ఆరు సిక్సులు, ఆరు బౌండరీలో 86 పరుగులు చేసిన అక్షర్
- ఆటముగిసే సమయానికి ఇండియా సీ 91/4
- దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్



**అనంతపురం (సూర్య వాస్తవం):** దులీప్ ట్రోఫి క్రికెట్ టోర్నమెంట్‌లోని తొలి మ్యాచ్‌లో తొలి రోజు బౌలర్లదే హవా నడిచింది. కొందరు స్టార్ ఆటగాళ్లు రెండంకెల స్కోర్ దాటలేకపోయారు. భారత జట్టు క్రీడాకారుడు అక్షర్ పటేల్ బ్యాటింగ్, బౌలింగ్‌లో ఆల్‌రౌండ్ ప్రతిభ చూపారు. 86 పరుగులు చేయడమే కాకుండా..2 వికెట్లు తీసుకున్నారు. అనంతపురంలోని ఆర్డీటీ స్పోర్ట్స్ సెంటర్ ప్రధాన మైదానంలో గురువారం దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా ఇండియా డీ, ఇండియా సీ జట్ల మధ్య నాలుగు రోజుల టెస్టు మ్యాచ్ ప్రారంభమైంది. ఆర్టీటీ స్పోర్ట్స్ సెంటర్ మైదానం మొదట్లో బౌలర్లకు అనుకూలిస్తుందని తెలుసుకున్న ఇండియా సీ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ టాస్ బౌలింగ్ ఎంచుకున్నాడు.

**ఇండియా డీ 164 ఆలౌట్ :**

ఇండియా సీ బౌలర్ల ధాటికి ఇండియా డీ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 48.3 ఓవర్లలో 164 పరుగులకు ఆలౌట్ అయ్యింది. ఇండియా సీ జట్టు బౌలర్లు విజయ్‌కుమార్ వైశాక్ 3, అన్షుల్ కాంబోజ్ 2, హిమాన్షు చౌహాన్ 2, మనవ్ సుతార్ , హ్రితిక్ షోకీన్ చెరో వికెట్ తీసుకున్నారు. ఇండియా డీ జట్టులో శ్రేయస్ అయ్యర్ 16 బంతుల్లో ఒక బౌండరీ సాధించి కేవలం 9 పరుగులు మాత్రమే వైఖాక్ బౌలింగ్‌లో వికెట్ కీపర్ అభిషేక్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. దేవదత్ పడిక్కల్ 0, రికీ బుయీ 13 పరుగులు మాత్రమే చేశారు. 7వ నెంబర్ ఆటగాడిగా బరిలో దిగిన అక్షర్ పటేల్ మొదట్లో నెమ్మదిగా ఆడుతూ..ఆ తర్వాత మెరుగు ఇన్నింగ్స్ ఆడాడు. అవకాశం దొరికినప్పుడల్లా బంతిని బౌండరీ, సిక్సర్‌గా మలిచాడు. లాంగ్ ఆఫ్ మీదుగా కొట్టిన ఓ సిక్సర్ స్టేడియం బయట పడింది. 118 బంతులు ఎదుర్కొని 6 ఫోర్లు, 6 సిక్సర్ల సహాయంతో 86 పరుగులు చేసిన అక్షర్..షోకీన్ బౌలింగ్‌లో అవుటయ్యాడు. అతనికి తోడుగా అర్షదీప్ సింగ్ 13 పరుగులు చేశాడు. అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్ 9వ వికెట్‌కు 84 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పడం విశేషం.

**ఎదురీదుతున్న ఇండియా సీ:**

ఇండియా సీ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో ఎదురీదుతోంది. ఆటముగిసే సమయానికి తమ తొలి ఇన్నింగ్స్ 33 ఓవర్లలో 4 వికెట్లు 91 పరుగులు చేసింది. స్టార్ ఆటగాడు రుతురాజ్ గైక్వాడ్ 19 బంతులు ఎదుర్కొని బౌండరీతో కేవలం 5 పరుగులు చేశాడు. ఐపీఎల్ స్టార్లుఈ సాయి సుదర్శన్ 7, రజిత్ పటీదార్ 13, మరో బ్యాట్స్‌మెన్ ఆర్యన్ జుయల్ 12 పరుగులు చేసి ఔట్ అయ్యారు. కాగా బాబా ఇంద్రజిత్ 15, అభిషేక్ పోరెల్ 32 క్రీజ్‌లో ఉన్నారు. ఇండియా డీ బౌలర్లలో హర్షిత్ రాణా, అక్షర్ పటేల్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు.

**కిక్కిరిసిన ఆర్డీటీ స్పోర్ట్స్ సెంటర్:**

భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులు దులీప్ ట్రోఫీలో పాల్గొంటున్నారని తెలుసుకున్న క్రికెట్ అభిమానులు భారీ సంఖ్యలో ఆర్డీటీ స్పోర్ట్స్ సెంటర్‌కు తరలివచ్చారు. క్రికెట్ అభిమానులతో స్టేడియం కిక్కిరిసిపోయింది. మ్యాచ్ ఆద్యంత ఈలలు, కేకలతో హోరెత్తింది. ఏసీఏ త్రీమెన్ కమిటీ సభ్యులు మాంఛో ఫెర్రర్, ఆర్డీటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అన్నే ఫెర్రర్, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న తదితరులు పర్యవేక్షించారు.

## స్కాట్‌లాండ్‌పై ఆసీస్ పెనువిధ్వంసం



హైదరాబాద్-సూర్య వాస్తవం

ఎడిన్‌బర్గ్ వేదికగా స్కాట్‌లాండ్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌లో ఆసీస్ పెనువిధ్వంసం సృష్టించింది. తొలుత బ్యాటింగ్ చేసి స్కాట్‌లాండ్ నిర్దేశించిన 155 పరుగుల లక్ష్యాన్ని ఆసీస్ బ్యాటర్లు కేవలం 9.4 ఓవర్లలోనే ఛేధించారు. దూకుడుగా ఆడిన ఆస్ట్రేలియా బ్యాటర్లు 6 ఓవర్ల పవర్‌ప్లేలో ఒక వికెట్ మాత్రమే కోల్పోయి ఏకంగా 113 పరుగులు పిండుకున్నారు. దీంతో అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో పవర్‌ప్లేలో అత్యధిక స్కోర్ సాధించిన జట్టుగా ఆస్ట్రేలియా నిలిచింది. ఇక ఆసీస్ పవర్ హిట్టర్ ట్రావిస్ హెడ్ పవర్‌ప్లేలో విధ్వంసం సృష్టించాడు. ఏకంగా73 పరుగులు బాదాడు. దీంతో పవర్‌ప్లేలో అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన ఆటగాడిగా హెడ్ నిలిచాడు. తన విధ్వంసకర ఇన్నింగ్స్‌పై హెడ్ స్పందిస్తూ.. గత రెండేళ్లుగా తన టైమ్ బావుందని, ఆటను ఆస్వాదిస్తున్నానని చెప్పాడు. కాగా ఈ మ్యాచ్‌లో ట్రావిస్ హెడ్ 25 బంతులు ఎదుర్కొని 80 పరుగులు సాధించాడు. కేవలం 17 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అతడి ఇన్నింగ్స్‌లో 5 సిక్సర్లు, 12 ఫోర్లు ఉన్నాయి. దీంతో ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 10 ఓవర్లలోపే మ్యాచ్‌ను ముగించింది.





## ఉచిత మెడికల్ క్యాంపు

**కోడుమూరు - సూర్యవాస్తవం:** కోడుమూరు పట్టణంలోనీ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కర్నూల్ కిమ్స్ హాస్పిటల్ సహకారంతో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 200 మంది చుట్టు పక్కల గ్రామాల వారికి షుగరు, బిపి, 2 డి ఎకో, ఈసీజీ లాంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు ఇప్పిస్తామని ఘరానా మోసం..

**- రూ.36 లక్షలు కాజేసిన ఇద్దరు యువకుల అరెస్ట్**



**మదనపల్లె క్రైమ్ - సూర్యా వాస్తవం:** మదనపల్లెకి చెందిన నిరుద్యోగ అమాయకులను నమ్మించి ఉద్యోగాలు ఇప్పిస్తామని ఘరానా మోసానికి పాల్పడ్డ ఇద్దరు యువకులను తాలూకా పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల అరెస్టుకు సంబంధించి తాలూకా ఎస్సై రవికుమార్ తెలిపిన వివరాల మేరకు.. అన్న మయ్య జిల్లా, చిట్వేలి మండలం, బిల్లా వారిపల్లికు చెందిన మురళీకృష్ణ(30), అదే మండలం ఎంఎం గొల్లపల్లి కు చెందిన రమణ (29) ఇద్దరూ మంచి స్నేహితులు. వీరు హైదరాబాదులో స్థిరపడి సాఫ్ట్వేర్ కంపెనీలలో ఉద్యోగాలు ఇప్పిస్తామని ఒక్కొక్కరి దగ్గర రెండు లక్షల నుంచి మూడు లక్షలు వసూలు చేశారు. గత రెండేళ్లుగా ఉద్యోగాలు ఇప్పించక పోవడంతో మోసపోయామని గుర్తించిన మదనపల్లి పట్టణం, ఈశ్వరమ్మ కాలనీకి చెందిన భరద్వాజ్ దగ్గర రెండు లక్షల తీసుకుని ఉద్యోగం ఇప్పించకపోవడంతో బాధితుడు రెండు రోజుల క్రితం తాలూకా పోలీసులను ఆశ్రయించాడన్నారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్ఐ రవికుమార్ ఉన్నతాధికారుల ఆదేశాలతో కేసు దర్యాప్తు చేపట్టి స్థానిక తట్టివారిపల్లి జంక్షన్ వద్ద ఉన్న ఇద్దరి నిందితులను అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు తెలిపారు.'

## పోలీస్ వాహనాలకు కొత్త టెక్నాలజి

**- జిల్లా ఎస్పి అధిరాజ్ సింగ్ రాణా**



**నంద్యాల - సూర్య వాస్తవం ప్రతినిధి:** నంద్యాల జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసు వాహనాలకి టెక్నాలజీ తో కూడిన జిపిఎస్ లను అమర్చడం జరిగింది. 7 హైవే మొబైల్ వాహనాలకు కి, 22 బ్లూ కాల్ వాహనాలకి జిపిఎస్‌లను అమర్చడం జరిగింది. దీని ద్వారా పోలీస్ సిబ్బంది ఏ ఏరియాలో తిరుగుతున్నారు, మునుపటి రోజులలో ఏ ఏ ఏరియాలో తిరిగారో కచ్చితంగా తెలుసు కోవచ్చు, అలాగే ఏదైనా సంఘటన జరిగితే ఆ స్తలానికి ఎవరు దగ్గర లో ఉన్నారో ఈ జిపిఎస్ ద్వారా తెలుసుకొని వారిని ఆ సంఘటన స్తలానికి త్వరగా పంపవచ్చు. పోలీస్ సిబ్బంది గస్తీ తిరుగుతు న్నారా, లేక ఒకేచోట విశ్రాంతి తీసుకుంటున్నారా తెలుసుకొని వారిని అలర్ట్ చేయుటకు ఈ జీపీఎస్ ఉపయోగపడుతుంది. పోలీస్ సిబ్బంది గస్తీ తిరుగుటలో నిర్లక్ష్యం వహిస్తున్నారా, జాగ్రత్త గా తిరుగుతున్నారా, ఏ ఏరియా లో ఉన్నారు, ఎంత వేగం తో వెళు న్నారు, సంఘటనా స్తలానికి ఇంకా ఎంత సేపటికి వెళ్లొచ్చు అని తెలుసుకోవచ్చు. నంద్యాల జిల్లా ఎస్పీ రాష్టం లోనే మొదటి సారిగా బ్లూ కోల్ట్ వాహనాలకు జీపీస్ అమర్చి నేరాలను నియంత్రణ చేయడం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. అలాగే హైవే మొబైల్ వాహనాల డ్రైవర్స్ కి, బ్లూ కోల్ట్ వాహనాల డ్రైవర్స్ తో ప్రత్యేకంగా సమావేశం జరిపి నేరాల నియంత్రణ లో ముఖ్య పాత్ర పోసించిన వారికి రివార్డ్స్ అలసత్వం వహించిన వారికి క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు.



# విద్యార్థులకు ఉత్తమ విద్యను బోధించి భావితరానికి బాటలు వేయండి

- సేవా దృక్పథంతో వరద బాధితులను ఆదుకోండి
- రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్
- పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, నైపుణ్యతను వెలికి తీయండి
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





**నంద్యాల- సూర్య వాస్తవం ప్రతినిధి :** పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఉత్తమ విద్యనందిస్తూ వారి భావితరానికి బాటలు వేయాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఉపాధ్యాయులను సూచించారు. గురువారం కలెక్టరేట్లోని సెంటినరీ హాలులో డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ముఖ్య అతిధులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నైపుణ్యం గల ఉపాధ్యాయులు ఉన్నారని.... పిల్లలకు ఉత్తమ విద్యనందిస్తూ వారి భావితరానికి బాటలు వేయాలని టీచర్లకు దిశా నిర్దేశం చేశారు. తాను రాజకీయాల్లో ప్రవేశించడానికి ప్రధాన కారణం గురువు లేనని.... వారికి పాదాభివందన కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతిగా దేశానికి ఎన్నో సేవలందించారన్న విషయాన్ని గుర్తు చేస్తూ ఆయన జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని మంత్రి తెలిపారు. జిల్లా ప్రజలందరి ఆశీస్సులతో తాను మంత్రిగా, స్పీకర్‌గా అనేక పదవులు అలంకరించి జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. రాజకీయాలు మార్చాలన్న ఉపాధ్యాయ చేతుల్లోనే ఉందని మంత్రి సూచించారు. ప్రస్తుతం రాష్ట్రం భారీ వర్షాలు, వరదల వల్ల క్లిష్ట పరిస్థితుల్లో ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రివర్గం రాత్రింబవళ్లు శ్రమిస్తూ వరద బాధితులను ఆదుకుంటున్నార న్నారు. సేవా దృక్పథంతో బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకు వచ్చి విరాళాలు ప్రకటిస్తున్నారని మంత్రి తెలిపారు. అలాగే ప్రభుత్వ ఉద్యో గులు, పెన్షనర్లు, ఉపాధ్యాయ సంఘాలు అందరూ కూడా ఒకరోజు వేతనాన్ని విరా ళంగా ప్రకటించినందుకు మంత్రి కృతజ్ఞ తలు తెలిపారు. జిల్లా లోని ప్రముఖులు, దాతలు ముందుకొచ్చి వరద బాధితులను ఆదుకోవాలని మంత్రి సూచించారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని పిల్లలకు మంచి విద్యతోపాటు పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, నైపుణ్యతను వెలికితీస్తూ నచ్చిన రంగంలో స్థిరపడేలా ఉపాధ్యా యులు కృషి చేయాలన్నారు. సమాజ భవిష్యత్తు అంతా విద్యార్థుల చేతుల్లోనే ఉందని చదువుతోపాటు వినయం, విధేయత, సంస్కారం తదితర సుగుణాల మానవతా విలువలు కూడా నేర్పించాలన్నారు. ఎంపిక చేసిన వారే ఉత్తమ ఉపాధ్యాయులు కాదని ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ఉత్తమ ఉపాధ్యాయులేనని ఆమె అభివర్ణిస్తూ వున్న చిన్నపాటి తేడాను సరి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. గత సంవత్సరం 10వ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం 85శాతం ఉందని తెలిపారని.... ఈ ఏడాది ఖచ్చితంగా శత శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. చదువులో వెనుకబడి ఉన్న పిల్లలను గుర్తించి ఇప్పటినుండే చక్కటి విద్యనందించి ఉత్తీర్ణత వంద ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాల న్నారు. పిల్లలకు నేర్పే ప్రతి విషయం గురువులు, తల్లిదండ్రుల నుండి నేర్చుకుంటారని భగవద్గీత శ్లోకం ద్వారా స్పష్టంగా వివరిస్తూ... ఆకాశాన్ని హద్దుగా చేసుకొని ఏమేర అవకాశం ఉందో ఆ మేర విద్యనభ్యసించేందుకు ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఇంటర్, డిగ్రీ తర్వాత చాలామంది పిల్లలు చదువు ముగించి సెల్ ఫోన్ కు బానిస కాకుండా ఏదో ఒక రంగంలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో నిరుద్యోగం, బాల్యవివాహాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని వీటిని నియంత్రించేందుకు తల్లిదండ్రులు, యువతలో మార్పులు తీసుకురావాల న్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యత నిస్తోందని ప్రభుత్వం కల్పించిన సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ ఉత్తీర్ణత శాతాన్ని, విద్యార్థుల్లో నైతిక విలువలను పెంచాలన్నారు. తాను కూడా జిల్లా పరిషత్, రెసిడెన్షియల్, ఏపీఆర్జేసీ స్కూళ్లలో చదివే కలెక్టర్ స్థాయికి చేరుకున్నానని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో నైపుణ్యం గల ఉపాధ్యాయులున్నారని... విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ప్రతి ఉపాధ్యాయుడు తనదైన శైలిలో పిల్లలకు ఉత్తమ బోధన అందించి పిల్లల్లో వన్నె తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. విద్యార్థులు అంకితభావంతో విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ హితబోధ చేశారు. శాంతిరాం విద్యాసంస్థల డైరెక్టర్ శివరాం, డిసిహెచ్ఎస్ జఫ్రుల్లా, డివిఈఓ సునీత, డీఈవో సుధాకర్ రెడ్డి తదితరులు ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా అభినందనలు తెలుపుతూ ఉత్తమ బోధనపై సూచనలిచ్చారు. అనంతరం గుర్తించి ఎంపిక చేసిన 59 మంది ఉత్తమ ఉపాధ్యాయులను మంత్రి, జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు. అంతకుముందు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు అందరినీ ఆకట్టుకు న్నాయి. జిల్లాలోని ఉపవిద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.







# వార్షిక రుణ ప్రణాళిక కింద రూ.12,828 కోట్లు

- పంట రుణాలకు సంబంధించి 5,366 కోట్ల రుణాల లక్ష్యం
- రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూక్



**నంద్యాల - సూర్య వాస్తవం ప్రతినిధి:** జిల్లాలో జిల్లాలో 2024 25 వార్షిక రుణాల ప్రణాళిక కింద వివిధ బ్యాంకుల ద్వారా 12,828 కోట్లు రుణాలు అందించాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధ్యక్షతన బ్యాంకర్ల సమన్వయ సమావేశం జరిగింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ పి నరసింహారావు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లీడ్ డెవలప్మెంట్ ఆఫీసర్ నాగప్రవీణ్, డిసిసి బ్యాంక్ సీఈవో విజయ్ కుమార్, ఎల్ డి ఎం రవీంద్ర కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ వార్షిక రుణ ప్రణాళిక కింద 12,828 కోట్లు కేటాయించామని ఇందుకు సంబంధించి బ్యాంకుల వారీగా నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని బ్యాంకర్లను సూచించారు. ప్రధానంగా వ్యవసాయ రంగానికి 5,366 కోట్లు, టర్మ్ లోన్లకు 2,503 కోట్లు, చిన్న, మధ్యతర పరిశ్రమలకు 1400 కోట్లు, గృహ నిర్మాణాలకు 567 కోట్లు, ప్రాధాన్యత రంగాలకు 394 కోట్లు ఇతర ప్రాధాన్యతర రంగాలకు కేటాయించిన లక్ష్యాలను అధిగమించేందుకు బ్యాంకర్లు సహకరించాలని మంత్రి ఈ సందర్భంగా కోరారు. అలాగే టిడ్కో కింద లబ్ధిదారులకు ఇళ్లను కేటాయించామని మరింత చేయూతనిచ్చి రుణాల మంజూరుకు సహకరించాలని బ్యాంకర్లను సూచించారు. అలాగే స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ కింద నిర్దేశించిన రుణాలను మంజూరు చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో కౌలు రైతులకు రుణాల కింద 130 కోట్లు మంజూరు చేశారని దాదాపు 30 వేల మంది కౌలు రైతులకు రుణాలు ఇవ్వాలన్నారు. ఆర్వో ఎఫ్ఆర్ కింద సాగు చేసుకుంటున్న రైతులకు కూడా రుణాలు మంజూరు చేయాలన్నారు. లబ్ధిదారులను బ్యాంకుల చుట్టూ తిప్పుకొని వారి సహనాన్ని పరీక్షించకుండా అవసరమైన రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను సూచించారు. మన జిల్లాలో అధిక వనరులు ఉన్నప్పటికీ రాష్ట్రంలో నంద్యాల జిల్లా 20వ స్థానంలో ఉందని ఉన్న వనరులను సమర్ధవంతంగా వినియోగించుకొని ప్రతి ఏడాది 15% వృద్ధిరేటుతో ముందుకు వెళ్లాలన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ జిల్లా స్థాయిలోని వనరులను ప్రమోట్ చేస్తూ నిరుపేదల జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. జిల్లాలో జనాభాకు తగ్గట్టు బ్యాంకులు, ఏటీఎంలు లేవని వాటిని పెంచేందుకు బ్యాంకర్లు ప్రతిపాదనలు పంపాలన్నారు. విద్యా విషయక అడ్వాన్సులు తక్కువ మొత్తంలో ఇస్తున్నారని విదేశాలకు వెళ్లి చదువుకునేందుకు విద్యా రుణాలు అధిక సంఖ్యలో ప్రమోట్ చేయాలని బ్యాంకరులను కోరారు.




పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి మాట్లాడుతూ ముద్ర లోన్ ల విషయమే తెలియదని బ్యాంకర్లు చెప్తున్నారని ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన ముద్ర లోన్లను నిరుపేదలందరికీ ఇవ్వాలన్నారు. నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య మాట్లాడుతూ కౌలు రైతులకు రుణాలు ఇవ్వడంతో పాటు వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు రుణాలు రిషెడ్యూల్ చేస్తూ కొత్త రుణాలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, పరిశ్రమల జిఎం శ్రీనివాస యాదవ్, జిల్లా వ్యవసాయ అధికారి వైవి మురళీకృష్ణ, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గురు రాజ పాఠశాలలో
## ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**- ఉత్తమ విద్యార్థులను తయారు చేసే సత్తా ఉపాధ్యాయులకే ఉంటుంది**

**నంద్యాల- సూర్య వాస్తవం ప్రతినిధి:** నంద్యాల పట్టణం ఎన్జీవో కాలనీ శ్రీ గురురాజ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి, నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల అధినేత డాక్టర్ పి దస్తగిరి రెడ్డి, శ్రీ రామకృష్ణ విద్యా సంస్థల అధినేత డాక్టర్ జి రామకృష్ణారెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ జి రవికృష్ణ, శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల డైరెక్టర్లు పి మౌలాలి రెడ్డి, పి. షేక్షావలి రెడ్డి, లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. దేశ సమగ్రాభివృద్ధికి తోడ్పాటు ఇచ్చే విద్యార్థులను తయారు చేసే శక్తి ఉపాధ్యాయులకే ఉంటుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులను గౌరవిస్తే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఒక విద్యార్థి ఉన్నత స్థాయిలో ఉన్నాడంటే అది ఒక ఉపాధ్యాయునితోనే సాధ్యమవుతుందని తెలిపారు. సమాజంలో ఉపాధ్యాయుడంటే గౌరవం, విలువలు మెండుగా ఉన్నాయని అందుకే వారిని గురువు అంటారని గుర్తు చేశారు. ఎన్ఎండీ ఫిరోజ్ మాట్లాడుతూ అనంతరం గురురాజ పాఠశాలలో విద్యార్థులకు మంచి భోధన అందించి ఉత్తమ విద్యార్థులుగా తయారుచేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాల లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రకాల పోటీలు నిర్వహించగా విజేతలైన ఉపాధ్యాయులకు అతిథులు బహుమతులు అందజేశారు.

## ఎల్కేఆర్ గ్లోబల్ స్కూల్‌లో
## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**నంద్యాల - సూర్య వాస్తవం ప్రతినిధి:** ఎల్కేఆర్ గ్లోబల్ స్కూల్‌లో ఉపా ధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ కళ్యాణ్ కుమార్ ఈ పర్వది నాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి యొక్క విశిష్టతను మరియు విద్యార్థులను గొప్ప విద్యావంతులుగా, నాయకులుగా, శాస్త్రవేత్తలుగా తయారు చేయగల గొప్పతనం ఒక్క ఉపాధ్యాయులకు మాత్రమే సాధ్యమవు తుందని తెలియజేశారు. అలాగే ప్రిన్సిపల్ కోటి నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులకు ఒక మంచి భవిష్యత్తును ఇవ్వాలన్న ఒక సమాజాన్ని నిర్మించా లన్న ఉపాధ్యాయులకే సాధ్యమవుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు అందరూ తమ ఆటపాటలతో ఎంతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులకు ప్రోత్సాహక పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నిర్మలాదేవి, ఏవో రమణ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పీడీ విశ్వనాథ్‌కు ఘన సన్మానం



**నంద్యాల - సూర్య వాస్తవం ప్రతినిధి:** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ హై స్కూల్, దీబగుంట్లలో పని చేస్తున్న పీడీ బీహెచ్ విశ్వనాథ్‌ని జిల్లాలో ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం నంద్యాల జిల్లా వైఎస్ఆర్ సెంటినరీ హాల్‌లో జరిగింది. ఇందులో జిల్లా కలెక్టర్ రాజకు మారి, రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖా మంత్రి ఎన్ఎండి ఫరూక్, డీఈవో సుధాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో జరిగింది. స్వంతంగా తన స్వంత నిధులతో 50 వెల రూపాయల ఆర్చరీ కిట్ తన స్కూల్‌లో ఏర్పాటు చేయడం. అలాగే 8 జాతీయ స్థాయి, రాష్ట్ర స్థాయి పోటీల్లో తన శిక్షణ ద్వారా 40 మంది క్రీడాకారులను ఇప్పటి వరకు వివిధ క్రీడల్లో పాల్గొనడం ద్వారా, తమ స్కూల్ ఫిట్ ఇండియా క్విజ్‌లో రాష్ట్ర పోటీల్లో 2వ స్థానం పాఠశాల సాధించడం, ఖేలో ఇండియా కో-ఆర్డినేటర్ గా నేతృత్వం వహించడం, సంకల్పం రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ లలో ఎస్ఆర్పి గా, కేజీబీవీ పీఇటీ మాడ్యుల్స్, రోటరీ పల్స్ పోలియో, ఆరోగ్య ర్యాలీ కార్య క్రమాలు, పర్యావరణ పరిరక్షణకు చెట్లు నాటడం, స్కూల్ అభివృద్ధికి తోడ్పడడం, బడి పిల్లల ను బడిలో చేర్పించడం లాంటి అనేక కార్యక్రమాలలో పాల్గొనడం లాంటి అంశాల ద్వారా విశ్వనాథ్ నుఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేశారు.

## భవిష్యత్ తరానికి చదువుతో పాటు
# ఉన్నత విలువలు నేర్పించేది గురువు

**- ప్రిన్సిపాల్ ఎస్బి సురేష్ బాబు**
**శ్రీబాలశివ డిగ్రీ కళాశాలలో**
**- ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు**



**మైదుకూరు - సూర్యవాస్తవం:** మైదుకూరులోని వనిపెంటర్ రోడ్ లో ఉన్న శ్రీ బాలశివ యోగేంద్ర మహారాజు డిగ్రీ కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘనంగా సత్కరించారు. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కేక్ కటింగ్ చేసి ఉపాధ్యాయులకు సన్మానాలు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్ బి సురేష్ బాబు, ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ మాట్లాడుతూ రేపటి భవిష్యత్తు రాని తీర్చిదిద్దబడేది ఈనాటి విద్యార్థులు లేని పుట్టిన వయసు నుంచి పిల్లలు తమ తల్లిదండ్రుల నుంచి అనేక విషయాలను నేర్చుకుంటారని ఆ తరువాత ఉపాధ్యాయుల నుండి వారు ప్రవర్తించే ప్రవర్తన నుండి విద్యార్థులు అనేక విషయాలను నేర్చుకుంటారని విద్యార్థులను ఒక క్రమ పద్ధతిలో నడిపించడంలో ఉపాధ్యాయుని పాత్ర కీలకమైనదని విద్యార్థులు వ్యక్తిగత వికాసంతో మెలిగాలని సమయపాలనతోనే ప్రతి పనిలో విజయాన్ని సాధించవచ్చని ఉపాధ్యాయుడు క్లాస్ రూమ్ లో చెప్పే పాటలతో పాటు సమాజ విలువలతో కూడిన ప్రతి విషయాన్ని విద్యార్థికి చేర వేస్తారని వాటిని ఎవరైతే ఆజ్ఞానాన్ని పెంపొందించు కోగలరు విద్యార్థులు ఉన్నతమైన భవిష్యత్తుకు చేరుకోగలరని ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన మహా మనిషి సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉత్తిరీత్యా వ్యక్తిత్వ విద్య సంస్కారీత్య సర్వేపల్లి మహోన్నతుడని పువ్వు పుట్టగానే పరిమళిస్తుందన్నట్లు చిన్నతనం నుంచి ఆ సాధారణ ప్రజ్ఞ పాటవాలను ప్రదర్శించిన డాక్టర్ సర్వేపల్లి సర్వశక్తితో ఉన్న శిఖరాలకు ఎదిగి పలువురికి మార్గదర్శకంగా తన వృత్తి ధర్మాన్ని మకుటంగా వెలిగారు అని గురువులకే గురువుగా ఉపాధ్యాయ వృత్తికి ఆదర్శంగా నిలిచారని సర్వేపల్లి రాధాకృష్ణ సెప్టెంబర్ 5వ తేదీ 1888 జన్మించారని ఏప్రిల్ 17వ తేదీ 1975లో ఆయన మరణించారని భారతదేశ మొదటి ఉప రాష్ట్రపతి మరియు రెండవ రాష్ట్రపతిగా భారతీయ తాత్వికత చింతనలో ఆశ్చర్యకత్వాన్ని ప్రవేశపెట్టాడని రెండు పర్యాయలుగా ఉపరాష్ట్రపతి పదవి చేపట్టి రాష్ట్రపతిగా ఉండి భారతదేశం క్లిష్ట కాలంలో చైనా పాకిస్తాన్లతో యుద్ధ సమయంలో ప్రధానలకు మార్గ నిర్దేశం చేశారని మాతృభాష తెలుగు పట్ల ఆయనకున్న గౌరవం సర్వేపల్లి బాల్య విద్యాభ్యాసం ఆర్థిక ఇబ్బందులతో సాగిందని ఒకానొక సమయంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చదివించుకోవడానికి తన తండ్రి వద్ద డబ్బులు లేక తండ్రి వీరస్వామి పూజారిగా పొమ్మన్నాడు కానీ రాధాకృష్ణకు చదువు అంటే ప్రాణం అందుకే ఉన్నత పాఠశాల చదువు కోసం తిరుపతిలోని మిషనరీ పాఠశాలలో చేరాడు కనీసం తన వద్ద అరిటాకు కూడా కొనలేని పరిస్థితుల్లో ఆయన నేలను శుభ్రం చేసుకుని భోజనం చేసిన సందర్భాలు కూడా ఉన్నాయని అటువంటి ఆయన పుట్టిన రోజును ఉపాధ్యాయ దినోత్సవంగా చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని మనమంతా చదువు అనే ఆభరణాన్ని ధరించామని నేర్చుకున్న జ్ఞానం ఎప్పటికీ మర్చిపోలేము అనినేడు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం.

'ప్రాణం పోసేది దైవత్వం, రూపం ఇచ్చేది మాతృత్వం, అయితే మంచి జీవితాన్ని ప్రసాదించేది మాత్రం గురుతత్వం.'. పుస్తకాలలో ఉన్నది చెప్పేది గురువు అయితే, చదువుతో పాటు ఉన్నత విలువలు నేర్పించేది సద్గురువు.దేవుడు, గురువు పక్కపక్కనే ఉంటే నేను మొదట గురువుకేనమస్కరిస్తా అన్నారు మహానుభావుడు కబీర్ దాస్. ఎందుకంటే ఆయన భగవంతుడు అని మొదట తనకు చెప్పింది గురువే కాబట్టి అని వివరించారు. సమాజంలో గురువుకు ఉన్న స్థానం అంత గొప్పది. 'గు' అంటే చీకటి, 'రు' అంటే పోగొట్టేది అని అర్థం. అంటే మనలో అజ్ఞాన పొరలు తొలగించి, జ్ఞానదీప్తిని వెలిగించేవాడు గురువు అన్నమాట. అలాంటి గురువును దైవం కంటే మిన్నగా ఆరాధించే గొప్ప సంస్కృతి మనది. మనం అడుగిడిన తొలి బడి అమ్మ ఒడి. కానీ మనకి జ్ఞానాన్ని ప్రసాదించి మనల్ని బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దడంలో అహర్నిశలు శ్రమించిన ఘనత మాత్రం మన గురువులది. కేవలం పుస్తకాలలో ఉన్నటువంటి విషయాలే గాక, ఒక వ్యక్తి విద్య విజ్ఞాన కృషివలుడు తరగతి మట్టిలోనల్లని నేలపై బలపం నాగలితోఅక్షర విత్తనం నాటిపాఠం అనే నీరు పోసి పుస్తకాలతో సాగు చేసిమంచిని పెంచికలుపును తుంచి విద్య సిరిని పండించివిజ్ఞానపు ఫలాన్ని అందించి సమాజ ప్రగతికి శ్రమిస్తున్ననిరంతర కృషి వలుడు త్రిలోక రుషివరుడు త్రిమూర్తి రూపకారుడు ఉపాధ్యాయుడు. గురువు తరువు లాంటివాడు. తరువు తపనెపుడు ఇతరుల కొరకేగురువు గుబులెపుడు శిష్యుల కొరకే ఫలాలు పంచి తృప్తి చెందటమే తరువు పని జ్ఞానాన్ని పంచి మురిసి పోవడమే గురువు పని.గురువు కొవ్వొత్తి లాంటి వాడు. కరిగి కాంతినివ్వటం కొవ్వొత్తి కెరుక చీకటిని చీల్చివెలుగు పంచటం గురువు కెరుక ఇరువురిది కరిగిపోయే గుణమేగురువు దిక్సూచి లాంటివాడు. దిశానిర్దేశం చేసే చూపును దిక్సూచి బ్రతుకుకు బాటను చూపును గురువు ఇరువురూ మార్గదర్శకులే. శిష్యులకు అంకితం గురువు పంచు జ్ఞానం శిష్యులకు అమృతం. ప్రతిరూపం, గురువుకు సాటి ఎవ్వరూలేరు. అజ్ఞానమనే అంధకారాన్ని పారద్రోలి విజ్ఞానమనే వెలుగును నింపే ఉపాధ్యాయుడ్ని నేను నా హృదయ పూదోటలో పెరిగే కుసుమాలు పిల్లలు జ్ఞానమనే జలాన్ని పోస్తూనే విరులను విరులెత్తిస్తా క్రమశిక్షణతో నడిపిస్తూ భావిభారత పౌరులుగా తయారు చేస్తా మాతృభాషలోని మాధు ర్యాన్ని చవిచూపిస్తూ తెలుగులోని వెలుగును అందిస్తూ పిల్లల సేవలో నా జీవితం ధన్యమని భావిస్తాతల్లిలా లాలిస్తూ. తండ్రిలా రక్షిస్తూమిత్రునిలా చేరదీసి ఆప్తునిలా ఆదరిసనా వృత్తి జీవితాన్ని పిల్లలకి అంకితం చేస్తా.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణుగోపాల్ నాయక్, రమేష్, విజయ్, శేఖర్, సురేష్, మహబూబ్ బాషా గంగులయ్య, నవీన్, భవాని, కృష్ణవేణి, అనిత, సురేంద్ర, దస్తగిరి, ప్రసాద్ రెడ్డి, చంద్ర, విష్ణు తదితరులు పాల్గొన్నారు.







# రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించండి

**- ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తాం**
**- ఆసుపత్రికి అవసరమైన పరికరాలను ఏర్పాటు చేస్తాం**
**- ఆసుపత్రి అభివృద్ధి కమిటీలో రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**





**నంద్యాల - సూర్య వాస్తవం ప్రతినిధి:** ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన పరికరాలు సమకూరుస్తామని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ తెలిపారు. గురువారం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని కాన్ఫరెన్స్ హాల్లో మంత్రి అధ్యక్షతన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి, జిజిహెచ్ సూపరింటెండెంట్ వరప్రసాద్, వైద్యశాలలోని వివిధ విభాగాల అధిపతులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ మాట్లాడుతూ సర్వజన వైద్యశాలలో రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకు అవసరమైన పరికరాల ఏర్పాటుకు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ నిధులనుండి వినియోగించుకోవాలని సూచించారు. గత రెండు సంవత్సరాల నుండి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరగలేదని ఇప్పటినుండి ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించి అవసరమైన పరికరాలు, వైద్య సిబ్బంది తదితర అంశాలపై చర్చించి అవసరమైన నిధులు సమకూర్చుకొని అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మంత్రి తెలిపారు. గతంలో పెండింగ్ ఉన్న ఎలక్ట్రికల్, ప్లంబరింగ్, స్టేషనరీ, సిసి కెమెరాల ఏర్పాటు తదితర బిల్లులకు సంబంధించిన నిధులను ఆమోదించామన్నారు. ఆసుపత్రికి అవసరమైన తాగునీటి సౌకర్యాన్ని అమృత స్కీం కింద ఏర్పాటు చేసేందుకు మున్సిపల్ కమిషనర్ చర్చిస్తామని తెలిపారు. అగ్ని ప్రమాదాలకు సంబంధించిన పరికరాలు, స్వచ్ఛ సుగం శానిటేషన్ కింద టాయిలెట్లు ఏర్పాటుకు అంగీకరించినట్లు మంత్రి తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జన ఔషధ కేంద్ర ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ సర్వజన వైద్యశాలలో ఉన్న వసతులను మరింత పటిష్టం చేసుకుని వినియోగంలోకి తీసుకొస్తామన్నారు. ఆస్పత్రిలో నీటి కొరత లేకుండా మున్సిపల్ అధికారుల సమన్వయంతో ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఆస్పత్రికి అవసరమైన వైద్య పరికరాలను ప్రాధాన్యత క్రమంలో ఒక్కొక్కటి ఏర్పాటు చేసుకొని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు. హాస్పిటల్ కు అన్ని విధాల సపోర్టు ఇచ్చి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి ప్రతిరోజు 1000 నుండి 1200 మంది నిరుపేదలు వైద్యం కోసం వస్తుంటారని వారందరికీ మెరుగైన వైద్యం అందించేందుకు డాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు.పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి మాట్లాడుతూ సూపర్ స్పెషాలిటీ సేవలకు సంబంధించిన అవసరమైన అత్యవసర పరికరాలను ఎంపీ నిధుల నుండి ఏర్పాటు చేస్తామన్నారు. ఆస్పత్రి అభివృద్ధికి అన్ని విధాలా సహకరించి వైద్య వృత్తికి అన్ని విధాల న్యాయం చేసి మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని వైద్యాధికారులను కోరారు. గతంలో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు వైద్యం కరువైందని ఆసుపత్రికి అవసరమైన సిటీ స్కాన్, ఎంఆర్ఐ, బెడ్ స్కాన్ కు మంజూరుకు చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. మురుగునీటి నిలువ, పిచ్చి మొక్కలు, పందులు, దోమలకు ఆవాసంగా అపరిశుభ్రతకు నిలయంగా జిల్లా స్థాయి ఆసుపత్రి ఉండడం బాధాకరమని మంచి వాతావరణం ఆసుపత్రి ఆవరణంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ జఫ్రుల, వివిధ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# గురుశిష్యుల బంధం అనిర్వచనీయం

## - స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్. వి. కుమార్






**తిరుపతి-సూర్య వాస్తవం**

శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఆధ్వర్యంలో 05.09.2024వ తేది గురువారం ఉదయం 10.00 గంటలకు శ్రీ పద్మావతి ఆడిటోరియం నందు 'గురువుత్యోత్సవం' నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ రామ్ గారు తెలియజేశారు. కార్యక్రమాన్ని స్విమ్స్ సంచాలకులు మరియు తపకులపతి ఆర్.వి.కుమార్ గారు డీన్ డా.అల్లాడి మోహన్, మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్. శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపల్ డా. నాగరాజు, ఫిజియోథెరఫీ కాలేజ్ ప్రిన్సిపల్ డా? మాధవి. నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డా. సుధారాణి మరియు స్విమ్స్ మాజీ డైరెక్టర్ డా. సుబ్రమణ్యం గారు, స్విమ్స్ మాజీ బయోకెమిస్ట్రీ విభాగాధిపతి డా. పి.వి.ఎల్.ఎన్. శ్రీనివాస రావు సంయుక్తంగా జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా? ఆర్.వి. కుమార్ గారు మాట్లాడుతూ.. ప్రతి వ్యక్తి జీవితంలో ఇంట్లో తల్లిదండ్రుల తరువాత గురువులే ప్రముఖ పాత్ర పోషిస్తారని, గురువులు కొన్ని సార్లు తిట్టి పాఠాలు నేర్పింది ఈ సమాజంలో మన పాత్ర ఏమిటని తెలియజేసి. ఒక మంచి మనిషిగా తీర్చిదిద్దుతారని, అదే విధంగా సమాజంలో మంచి పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యతను ఉపాధ్యాయులు నిర్వహిస్తారని అందుకే సమాజంలో గురువులకు ప్రత్యేకమైన స్థానం వుంటుందని పేర్కొన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని సెప్టెంబర్ 5వ తేదీన జరుపుకుంటారని తెలియజేశారు. ఎప్పుడు మనకు చదువు చెప్పిన గురువులను స్మరించుకొంటూ ఉండాలని తెలిపారు.

స్విమ్స్ మాజీ డైరెక్టర్ డా.సుబ్రమణ్యం మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం అనగానే విద్యార్థులకు మొదట గుర్తుకు రావాల్సిన వ్యక్తి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు అని, అయన ఆధ్యాపకుడు, దౌత్యవేత్త, మేధావి, ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా కూడా దేశానికి యనిలేని సేవలందిం చారని, అలాగే సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు రాసిన కొన్ని పుస్తకాల్లోని వివిధ అంశాలను విద్యార్థులకు తెలియజేసి వాటిని తప్పకుండా అనుసరించి, క్రమశిక్షణ తో మెలగాలని తెలియజేశారు. స్విమ్స్ మాజీ బయోకెమిస్ట్రీ విభాగాధిపతి డా. పి.వి.ఎల్.ఎన్. శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ ప్రతి మనిషికి చదువు చాలా ముఖ్యమైనదని, వాటిని బోధించే ఉపాధ్యాయులు విద్యార్థులు చేసే తప్పులను సరిచేసి సన్మార్గంలో నడిపిస్తారని, అందువల్ల ప్రతి ఒక్కరి జీవితంలో గురువుకు ప్రత్యేక స్థానం వుంటుందని తెలిపారు. నెఫ్రాలజీ సీనియర్ ప్రొ.డా.శివకుమార్ గారు మాట్లాడుతూ డా. సర్వేపల్లి రాధక్రిష్ణన్ గారు వ్రాసిన కొన్ని పుస్తకాలలోని వివిధ అంశాలను విద్యార్థులకు తెలియజేసి, వాటి తప్పకుండా అనుసరించి మంచి క్రమశిక్షణతో మెలగాలని తెలిపాడు. ఈ సందర్భంగా స్విమ్స్ డైరెక్టర్ గారు అత్భుతమైన వైద్య విద్య భోధనలను, సేవలను అందించినటువంటి స్విమ్స్ మాజీ డైరెక్టర్ డా. సుబ్రమణ్యం గారు, మాజీ స్విమ్స్ బయోకెమిస్ట్రీ విభాగాధిపతి డా. పి.వి.ఎల్.ఎన్. శ్రీనివాసరావు, జనరల్ సర్జరీ సీనియర్ ప్రొ?డా శ్రీహరిను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో ఫార్మాకాలజీ విభాగాధిపతి డా ఉమామహేశ్వర రావు, డిప్యూటి రిజిస్ట్రార్ ఎర్రమరెడ్డి, వివిధ విభాగాలకు చెందిన వైద్యులు ఫ్యాకల్టీ విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానం చేయండి..!

## 39వ జాతీయ నేత్ర దాన పక్షోత్సవాల ర్యాలీలో జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్





**తిరుపతి-సూర్య వాస్తవం**

ఈనెల 25 నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు 39వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల నిర్వహణ నేపథ్యంలో ర్యాలీ ప్రారంభించి నేత్రదానం చేయండి.. మరో ఇద్దరికి చూపు లేని వారికి చూపు ప్రసాదించండి అని జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ పిలుపునిచ్చారు. గురువారం ఉదయం స్థానిక రుయా ఆసుపత్రి నుండి ఎస్వీ మెడికల్ కళాశాల వరకు ఏర్పాటు చేసిన 39 వ జాతీయ నేత్ర దాన పక్షోత్సవాలకు సంబంధించిన రుయా ఆసుపత్రి నుండి ఎస్వీ మెడికల్ కళాశాల వరకు ర్యాలీని సంబంధిత వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి జెండా ఊపి జిల్లా కలెక్టర్ ప్రారంభించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 25 నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు 39వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహించ బడుతున్నాయని, ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని, నేత్రదానం చేసి అంధులకు చూపు ఇవ్వాలని కోరారు. మరణానంతరం మీ కళ్ళు నశించిపోకుండా, ఇద్దరు కార్నియా అంధులకు చూపును ప్రసాదించాలని కోరారు. నేత్రదానాన్ని పవిత్రమైన బాధ్యతగా పాటిద్దాం అన్నారు. మరణించిన వ్యక్తి సమాచారాన్ని ఆరు గంటల లోపల సమీపంలోని కంటి సేకరణ కేంద్రానికి ఇస్తే వైద్య సిబ్బంది వచ్చి నేత్రాలను సేకరిస్తారని తెలిపారు. జాతీయ నేత్రదానం పక్షోత్సవాల సందర్భంగా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు, విద్యాసంస్థల్లో విద్యార్థులకు చైతన్యం తీసుకువచ్చేలా కృషి చేయాలని సూచించారు. ప్రజల మూఢనమ్మకాలు వదిలి నేత్రదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్, ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేత్రదానం అన్ని దానాల్లోకి గొప్పదని చనిపోతూ కూడా నేత్రదానం చేసి చిరంజీవులు కావాలని కోరారు. నేత్ర దానం కొరకు నేత్ర బ్యాంక్ 8500880126 నంబర్ నకు సంప్రదించగలరు అని తెలిపారు. నేత్ర దానం చేయండి ఇద్దరికి చూపు ప్రసాదించండి, చిరంజీవులు కండి, అన్ని దానాలలోకెల్ల నేత్రదానం గొప్పది అని పలు నినాదాలు చేస్తూ నర్సింగ్ విద్యార్థినులు, వైద్య సిబ్బంది రుయా ఆసుపత్రి నుండి ఎస్వీ మెడికల్ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా. శ్రీహరి రుయా ఆస్పత్రి సూపరింటెండెంట్ రవి ప్రభు, ఎస్వీ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ చంద్రశేఖరన్, రుయా నేత్ర విభాగాధిపతి చలపతి రెడ్డి, డిఐఓ శాంత కుమారి, ఎఆర్ఎంఓ హరికృష్ణ, జిల్లా అంధత్వ నివారణ అధికారి మధు బాబు, డిపిఎమ్ఓ డాక్టర్ శ్రీనివాసులు, జిల్లా మలేరియా అధికారి రూప్ కుమార్, డిప్యూటీ డిఎంహెచ్ఓ సుధారాణి, పీ ఆర్ ఓ కిరణ్, వైద్య సిబ్బంది, నర్సింగ్ కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

## తిరుమలలో శాస్త్రోక్తంగా

# శ్రీ వరాహస్వామి జయంతి




**తిరుమల-సూర్య వాస్తవం :** ఆది వరాహక్షేత్రమైన తిరుమలలోని శ్రీ భూ వరాహస్వామివారి ఆలయంలో గురువారం ఉదయం వరాహ జయంతి శాస్త్రోక్తంగా జరిగింది. ఇందులో భాగంగా ఉదయం కలశస్థాపన, కలశ పూజ, పుణ్యాహవచనం చేపట్టారు. అనంతరం వేదమంత్రాల నడుమ మూలవర్లకు పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో విశేషంగా అభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# 10న అన్నమాచార్య కళామందిరంలో శ్రీ సాధు సుబ్రహ్మణ్య శాస్త్రి 43వ వర్ధంతి

## - శ్రీ గౌరిపెద్ది రామసుబ్బశర్మ గారి 102వ జయంతి ఉత్సవాలు

**తిరుపతి-సూర్య వాస్తవం:** టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టులు, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10వ తేదీన తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో సాధు సుబ్రహ్మణ్య శాస్త్రి 43వ వర్ధంతి, గౌరిపెద్ది రామసుబ్బశర్మ 102వ జయంతి కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ముందుగా ఉదయం 9 గంటలకు ఎస్వీ ఓరియంటల్ కళాశాలలో శ్రీ గౌరిపెద్ది రామసుబ్బ శర్మ విగ్రహానికి, తరువాత ఉదయం 9.30 గంటలకు శ్వేత భవనం ఎదురుగా గల సాధు సుబ్రహ్మణ్య శాస్త్రి విగ్రహానికి పుష్పాంజలి కార్యక్రమం ఉంటుంది. అనంతరం ఉదయం 10.30 గంటలకు అన్నమాచార్య కళామందిరంలో సాధు సుబ్రహ్మణ్య శాస్త్రి వర్ధంతి సందర్భంగా సభా కార్యక్రమం నిర్వహిస్తారు. అదేవిధంగా అన్నమాచార్య కళామందిరంలో సాయంత్రం 6 గంటలకు గౌరిపెద్ది రామసుబ్బశర్మ 102వ జయంతి సందర్భంగా సభా కార్యక్రమం ఉంటుంది.

# జూ పార్క్ సమీపంలో టీటీడీ ఉద్యోగులకు ఇళ్ల స్థలాలివ్వాలి



**తిరుపతి-సూర్య వాస్తవం:** తిరుపతి అలిపిరి నుంచి జూపార్క్ వెళ్లే మార్గంలో దాదాపు 150 ఎకరాలకు పైగా ఉన్న స్థలాన్ని ఎవరో దేవలోక్ అనే ప్రైవేట్ సంస్థకు 99 సంవత్సరాలకు లీజుకు ఇచ్చిన టీటీడీ ఆ స్థలాన్ని టిడిపి ఉద్యోగుల కొరకు కేటాయించాలని నగర అధ్యక్షులు యార్లపల్లి గోపి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ నెల తొమ్మిదో తారీఖున తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మాజీ ఎంపీ డాక్టర్ చింతామణి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నామని ఆయన హెచ్చరించారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో గురువారం ఉదయం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో టీటీడీ ఉద్యోగుల కొరకు కరకంబాడి వద్ద ఉన్న గుట్టను టిడిపి ఇంజనీర్లు చదివించేసి టిడిపి ఉద్యోగుల ఇంటి స్థలాల కొరకు చదును చేశారని అది కాస్త దూరంగా ఉన్నందున బ్రాహ్మణులు పట్టి వద్ద కూడా కేటాయించాలని చూశారని అయితే ప్రస్తుతము పడవలపేట పుత్తూరు మార్గంలో ఇవ్వడం సమావేశం కాదని ఉద్యోగులు రోజువారి విధులు కొరకు రావాలంటే దూరంగా ఉంటుందని జూ పార్కు వద్ద అయితే ఉద్యోగులకు శుభమంగా ఉంటుందని ఈ స్థలాల్లో ఉద్యోగులకు ఇళ్ల స్థలాల కొరకు స్థలాన్ని ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు ఒక్క రోజు మూలవేతనం

## - టీటీడీ ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ



**తిరుపతి-సూర్య వాస్తవం:** విజయవాడ వరద బాధితులకు అండగా నిలిచేందుకు టీటీడీ ఉద్యోగ సంఘాలు నిర్ణయిం చాయని.. ఉద్యోగుల ఒక్కరోజు మూల వేతనం లెక్కకట్టి తమకు చెక్కు రూపంలో అందించాలని ఈవో జె.శ్యామలరావును టీటీడీ ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు గురువారం కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించేలా తమకు అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో గోల్కొండ వెంకటేశం, గంపల వెంకటరమణారెడ్డి, ప్రసాదరావు, భాస్కర్, రామచంద్ర, వాసు నాగార్జున, ఆంజనేయులు, మునివెంకటరెడ్డి, ఇందిరా, కల్పనా, రవికుమార్, నైనార్ పద్మనాభం , శైలేంద్ర, లక్ష్మీ, మహేష్, రామకృష్ణారెడ్డి, మునికుమార్, చలపతి,నాగమణి, మురళీమోహన్, వెంకటముని, కిషోర్ కుమార్, హరినాథ్, సురేష్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ వరద ప్రాంతాల్లో

## తిరుపతి నగరపాలక సంస్థ బృందం

- పర్యవేక్షిస్తున్న కమిషనర్ ఎన్. మౌర్య



తిరుపతి-సూర్య వాస్తవం

విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో పారిశుధ్య చర్యలు మెరుగుపరిచే వరకు సహాయ చర్యలు చేపట్టాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. గురువారం విజయవాడలోని వరద ప్రాంతాల్లో తిరుపతి నగరపాలక సంస్థ బృందం సహాయ చర్యల చేపట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్యతో పాటు 75మంది పారిశుద్ధ కార్మికులు, సూపర్ వైజర్లు, ఇంజనీర్లు, ఎలక్ట్రికల్ డిఈ తో పాటు పలువురు బుధవారం విజయవాడకు వెళ్లారు. గురువారం ఉదయం కమిషనర్ మౌర్య పారిశుధ్య పనులను పరిశీలించి, యుద్ధ ప్రాతిపదికంగా సహాయ చర్యలు చేసేందుకు కృషి చేయాలన్నారు. విజయవాడ నగరంలో పేరుకుపోయిన బురదను సకాలంలో తొలగించి వాటి మట్టిని వేరుచేసి తొలగించాలన్నారు. అంటు రోగాలు రాకుండా ఉండేందుకు నిత్యం ఫాగింగ్ చేయాలని సూచించారు. కాలువలో పేరు పోయిన మురుగునీరును తొలగించేందుకు జెసిబిలను, యంత్రాలను ఉపయోగించి పనులు చేయాలని ఆదేశించారు. పూడిపోయిన మురుగు కాలువలను చెత్తాచెదారం తక్షణమే తొలగించే విధంగా చూడాలన్నారు. విజయవాడలో సాధారణ పరిస్థితి వచ్చే వరకు తిరుపతి నగరపాలక సంస్థ బృందం ఇక్కడే ఉండి పనులు చేయాలని ఆదేశించారు. సహాయ చర్యల కార్యక్రమంలో మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామి రెడ్డి, డి.ఈ లు సంజయ్ కుమార్, మహేష్, రాజు, రవీంద్రా రెడ్డి, నరేంద్ర, శానిటరీ సూపర్వైజర్ చెంచయ్య, మేస్త్రి లు తదితరులు ఉన్నారు.



మేయర్ డాక్టర్ శిరీషకు జన్మదిన

## శుభాకాంక్షలు



**తిరుపతి-సూర్య వాస్తవం:**
తిరుపతి నగరపాలక సంస్థ తొలి మేయర్ డాక్టర్ శిరీష జన్మదిన వేడుకలు గురువారం ఉదయం తన ఛాంబర్ లో ఘనంగా నిర్వహించారు. నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి,ఉప కమిషనర్ అమరయ్య వివిధ శాఖల ఉద్యోగులు మేయర్ ని కలసి పుష్ప గుచ్చాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మేయర్ వద్ద కేక్ కటింగ్ నిర్వహించారు. తొలి మేయర్ డాక్టర్ శిరీష జన్మదిన సందర్భంగా ప్రముఖులు, వైద్యులు, కార్పొరేటర్లు తదితరులు మేయర్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. దొడ్డ రెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రైల్వే స్టేషన్ వద్ద ఆటో స్టాండ్ యూనియన్ నాయకులు సుమారు రెండు వేల మందికి అన్నదానం చేశారు. వైష్ణవి హాస్పిటల్ వద్ద డాక్టర్స్, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వివిధ ఆలయాల అర్చకులు మేయర్ డాక్టర్ శిరీష ను కలిసి ఆశీర్వదించారు. మేయర్ ను కలిసిన వారిలో తిరుపతి నగరపాలక సంస్థ అధికారులు, కార్పొరేటర్లు, డాక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

సమాజ నిర్మాణంలో

# గురువుల బాధ్యత ప్రధానం

- ఘనంగా గురు పూజోత్సవ వేడుకలు







తిరుపతి-సూర్య వాస్తవం

ఒక మంచి సమాజ నిర్మాణంలో గురువుల బాధ్యత ఎనలేనిది అని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ మరియు పలువురు ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు. గురువారం ఉదయం స్థానిక కచ్చపి ఆడిటోరియం నందు జిల్లా విద్యా శాఖ మరియు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లా స్థాయి గురు పూజోత్సవ కార్యక్రమం ఏర్పాటుతో ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం నిర్వహించగా కార్యక్రమంలో తిరుపతి జిల్లా కలెక్టర్, పలువురు ప్రజా ప్రతినిధులు, విద్యా శాఖ అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ఆహుతులు జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 150 కోట్లు పైబడి భారత జనాభా ఉంటే అందులో సుమారు 60 కోట్ల మంది 25 సం.లోపు వారు ఉంటారని, వారిని సమాజానికి ఎంతగానో ఉపయోగపడే విధంగా, మంచి బాటలో నడిచేలా గురువులు తీర్చి దిద్దితే మన దేశ భవిష్యత్తు ఎంతో గొప్పగా ఉంటుందని తెలిపారు. విద్యార్థులను గొప్పగా వృద్ధి చెందేలా గురువులు నిరంతరం కృషి చేస్తారని అన్నారు. ప్రతి ఒక్కరూ ఐఏఎస్, ఐపిఎస్, డాక్టర్లు, ఇంజనీర్లు, రాజకీయ నాయకులు ఇలా కొన్నిటికే పరిమితం కాకుండా విద్యార్థులకు గొప్పగా ఎదిగేందుకు మరిన్ని అందుబాటులో ఉన్న అవకాసాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా వారు ఒక కొటేషన్ గుర్తు చేశారు.
"మీరు నక్షత్రాలను లక్ష్యంగా చేసుకుంటే..కనీసం మేఘాలను చేరుకుంటారు" అని వారి గురువులు తెలిపేవారని కలెక్టర్ గుర్తుకు చేసుకున్నారు. ఎపిజే అబ్దుల్ కలాం కూడా గొప్ప భవిష్యత్తు కొరకు కలలు కనాలని చెప్పే వారని, గొప్ప లక్ష్యం ఉండాలని దానిని సాధించే ప్రణాళిక, నిబద్ధత ఉండాలని దానిని మనం పిల్లలకు అలవర్చాలని సూచించారు. అలాగే పిల్లలకు విద్యా బోధనలో ప్రస్తుత కాలానుగుణంగా ఉన్న అంశాలను సోదాహరణంగా వివరించాలని, అలాగే వారికి బోధన వినూత్న పద్ధతులలో పిక్టోరియల్ విధానంలో చెబితే ఎంతగానో చక్కగా విద్యార్థులకు అర్థం అవుతుందని, కన్సెప్చువల్ లెర్నింగ్ ఎంతో ఉపయోగకరం అని తెలిపారు. మన మాతృ భాష పై పట్టు ఉండాలని, మనం ఎప్పుడు మన మాతృ భాషను గౌరవించాలని మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడు చెబుతుంటారు అని గుర్తు చేశారు. తెలుగు భాషతో పాటు ఇంగ్లీష్ ఇతర భాషలు కూడా ముఖ్యమే అయినప్పటికీ మన మాతృ భాష తెలుగును ఎప్పటికీ గౌరవించి,వాడాలని సూచించారు. జిల్లాలో సుమారు 2300 పైచిలుకు పాఠశాలలు ఉన్నాయని, మన రాష్ట్ర ప్రభుత్వం పాఠ్య పుస్తకాలు అందిస్తూ, డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం ద్వారా మంచి పౌష్టికాహారం అందిస్తోందని, ఇలా పలు పథకాలు విద్యార్థులకు అమలు చేస్తోందని అన్నారు. పిల్లలకు క్రీడల పట్ల ఆసక్తి కలిగేలా ఆటలు ఆడించి ప్రోత్సహించాలని సూచించారు. పాఠశాలల్లోని పిల్లలకు ఒక టీచర్ ను మెంటర్ గా ఉంచి వారికి ఎప్పటికప్పుడు వెన్ను దన్నుగా ఉండాలని సూచించారు. సామాజిక విలువలు, నైతికత వంటి అంశాలపై పిల్లల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఉపాధ్యాయులందరికీ గురు పూజోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.
తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు సభాధ్యక్షులు మాట్లాడుతూ తల్లి తండ్రి గురువులలో గురువులకు విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే ఎంతో గురుతర బాధ్యత ఉందని తెలిపారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మ దినాన ఉపాధ్యాయులను సన్మానించుకోడం ఆనవాయితీ అని వారి స్ఫూర్తితో ప్రతి ఉపాధ్యాయులు పనిచేయాలని కోరారు. మన దేశంలో గొప్ప ఐటి ఇంజనీర్లు, డాక్టర్లు రాజకీయ వేత్తలు ఎందరో ఉన్నారని వారికి విద్యా బుద్ధులు చెప్పి తీర్చిదిద్దిన గురువులను ఎన్నటికీ మర్చిపోలేమని అన్నారు. రాధాకృష్ణన్ రాజకీయంగా కూడా గొప్ప ఉన్నతమైన పదవులు అలంకరించారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అలాగే ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ముగ్గురు విద్యకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని, బాలల బంగారు భవిష్యత్తుకు కట్టుబడి ఉన్నారని తెలిపారు.
ఎంపీ మద్దిల గురుమూర్తి మాట్లాడుతూ భారత దేశ సమ సమాజ నిర్మాణంలో గురువు బాధ్యత ఎంతో గొప్పది అని, ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. గురుతర బాధ్యత ఎనలేనిదని, గురువుల దార్శనికత మార్గదర్శనం ప్రతి రంగంలోనూ ఉంటుందని గుర్తు చేశారు. ప్రపంచంలో గురువు స్థానం గొప్పదని కొనియాడారు.
ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ గురు బ్రాహ్మలందరికి పాదాభివందనాలు అని తెలుపుతూ గురువులు నిచ్చెనల వంటి వారని, వారు అన్నీ భరిస్తూ తమ విద్యార్థులను ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు కృషి చేస్తారని అన్నారు. అమెరికా లో ఉన్న డాక్టర్లలో 40 శాతం మంది మన తెలుగు వారే ఉన్నారని గుర్తు చేశారు. ఈ ఖ్యాతి గురువుకే దక్కుతుంది అని అన్నారు. గురువు ఒక డాక్టర్ గా తన విద్యార్థులలోని అజ్ఞానాన్ని తొలగిస్తారని, ఒక గొప్ప ఆర్టిస్టుగా రాయి లాంటి విద్యార్థులను గొప్పగా మలచి మంచి శిల్పంగా రూపు దిద్దుతారని అన్నారు. గురువు లేని లోకాన్ని ఊహించుకోలేమని తెలిపారు. తల్లిదండ్రుల తర్వాత గొప్ప స్థానం ఒక్క గురువుకే దక్కుతుంది అని తెలిపారు.
చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా నేడు జరుపుకుంటున్న గురు పూజోత్సవం నందు పాల్గొంటున్న అందరు గురువులకు వందనాలు తెలియ చేశారు. భారత రత్న అవార్డు గ్రహీత మన రాధా కృష్ణన్ ఒకప్పటి మన భారత ఉప రాష్ట్రపతి మరియు రెండవ భారత రాష్ట్రపతి అని, వారు మహనీయులు అని, స్ఫూర్తి దాయకులు అని కొనియాడారు. వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా ఉపాధ్యాయుల బదిలీలను ఆన్లైన్ కౌన్సెలింగ్ తీసుకు వచ్చింది కూడా మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని గుర్తుచేశారు.
నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒకనాడు విద్యార్థే అని గుర్తు చేశారు. వారి తండ్రిగారు కూడా ఉపాధ్యాయులే అని గుర్తు చేశారు. భారతదేశం ఎంతో ముందుకు వెళ్తోంది అంటే గురువుల పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం, నారా లోకేష్ విద్యా వ్యవస్థలో ఎంతో గొప్ప మార్పులు తెచ్చి పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని తెలిపారు. అనంతరం జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కాబడిన 72 మందికి ముఖ్య అతిథుల చేతుల మీదుగా శాలువా కప్పి ప్రశంసా పత్రం మరియు మొమెంటోలు అందించి సన్మానం చేశారు. అనంతరం ఆహుతులను విద్యా శాఖ తరఫున సన్మానం చేశారు. కార్యక్రమానికి ముందుగా పలు విద్యాలయాల నుండి విద్యార్థిని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో అలరించాయి. కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి డా.వి. శేఖర్, ఉప విద్యాధికారులు బాలాజీ, ప్రభాకర్ రాజు, శాంతి, మండల విద్యాధికారులు, పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.







PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )